
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ


RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS

డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 173 | ది.10-10-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 173 | Date : 10-10-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |


# రైతులకు అండగా ప్రభుత్వం..

## ప్రకాశం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు

- పంట గురించి ఆలోచించాలే తప్ప ఆందోళన చెందకూడదు.
- నర్సింగోలులో చంద్రబాబు
- 'మీ భూమి-మీ హక్కు' కింద రాజముద్రతో కొత్త పాస్‌బుక్‌ల పంపిణీ
- రూ.166 కోట్లతో పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్‌కు శంకుస్థాపన
- అధికారుల పనితీరుపై బహిరంగంగా సమీక్ష. పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశం
- బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించిన ముఖ్యమంత్రి







**ఒంగోలు, అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా పాలన సాగిస్తామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నర్సింగోలులో శుక్రవారం ఆయన పర్యటించి, 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రైతు పొలంలో పంట గురించి ఆలోచించాలి గానీ, తన భూమి భద్రతపై ఆందోళన చెందకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం..** గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల విషయంలో జరిగిన అవకతవకలను సరిదిద్ది, రైతులకు పూర్తి భద్రత కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "మీ భూమి మీదే, హక్కు మీదే, ఆ హక్కును కాపాడే బాధ్యత మాది. అందుకే పాత పాస్‌బుక్‌లపై నాయకుల బొమ్మలు తొలగించి, ప్రభుత్వ రాజముద్రతో గ్యారెంటీ ఇస్తున్నాం" అని అన్నారు. వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని, రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన 22ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 16.48 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించామని, ప్రకాశం జిల్లాలోనే 3,304 ఎకరాల భూ సమస్యలను పరిష్కరించి 7,980 కుటుంబాల ఆశలను నిజం చేశామని తెలిపారు. గర్భకంద్రిగ వంటి ఏళ్లనాటి భూములకు సైతం విముక్తి కల్పించామన్నారు. భూ రికార్డులన్నీ డిజిటలైజ్ చేసి, బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భద్రపరిచామని, రైతులు తమ ఇంటి నుంచే తమ భూమి వివరాలను ఫోన్‌లో చూసుకోవచ్చని చెప్పారు. ప్రతి నెలా 9వ తేదీన ఈ కార్యక్రమ పురోగతిని తానే స్వయంగా సమీక్షిస్తానని, అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

**ప్రాజెక్టులకు శంకుస్థాపన.. అభివృద్ధికి బాటలు..** ఈ పర్యటనలో భాగంగా, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్ నిర్మాణానికి, పాలేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 9,500 ఎకరాలకు సాగునీరు, 15 గ్రామాల్లోని 30,000 మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1ను నీళ్లు విడుదల చేశాకే జాతికి అంకితం చేశామని, ఫేజ్-2ను కూడా పూర్తి చేసి ఏటా నీళ్లిచ్చే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే మూడేళ్లలో రూ.36 వేల కోట్లతో 35 ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. రామాయపట్నం పోర్టును వేగంగా పూర్తి చేస్తున్నామని, బీపీసీఎల్ రూ.50 వేల కోట్ల పెట్టుబడితో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయని అన్నారు. దొనకొండను కీలక పారిశ్రామిక టౌన్‌షిప్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

**వేదికపైనే 'పబ్లిక్ ఆడిట్'.. అధికారులకు చురకలు..** ఈ సభలో అందరి దృష్టినీ ఆకర్షించిన ప్రధాన ఘట్టం.. చంద్రబాబు వేదికపైనే నిర్వహించిన 'పబ్లిక్ ఆడిట్'. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను వేదికపైకి పిలిచి, ప్రజా స్పందన ఆధారంగా రూపొందించిన పని తీరు గణాంకాలను (పెర్ఫార్మెన్స్ డేటా) చదివి వినిపించారు.

# ఉప ఎన్నికల్లో అధికార పార్టీల హవా



**న్యూ ఢిల్లీ , అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో అధికార పార్టీల హవా కొనసాగింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఉప ఎన్నికల్లో అధికార టీవీకే, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. తమిళనాడులో రెండు కీలక శాసనసభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం పార్టీ అభ్యర్థులు సంచలన విజయం సాధించి తమ సత్తా చాటారు. మధురాంతకం (ఎస్సీ) నియోజకవర్గంలో టీవీకే అభ్యర్థిగా పోటీ చేసిన మరగతం కుమారవేల్ తన సమీప ప్రత్యర్థులపై 19,241 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ధారాపురం (ఎస్సీ) నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సత్యభామ ధారాపురం తన సమీప డీఎంకే అభ్యర్థి సుగన్యపై 9,471 ఓట్లతో పై చేయి సాధించారు. గతంలో అన్నాడీఎంకే తరఫున గెలిచి, ఆ తర్వాత టీవీకేలో చేరిన ఈ ఇద్దరు మహిళా నేతలు, తాజా ఉప ఎన్నికల్లోనూ అదే జోరును కొనసాగించి పార్టీకి తొలి దశలోనే బలమైన విజయాన్ని అందించారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయాన్ని నమోదు చేసింది. ముఖ్యంగా ముస్లిం జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లోనూ కమలదళం సత్తా చాటడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. బెంగాల్ రాజకీయాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నందిగ్రామ్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి హసి రాణి రాత్ సుమారు 1.22 లక్షలకు పైగా భారీ ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. హసి రాణి రాత్ మొత్తం 1,64,427 ఓట్లు సాధించగా, ఆమె సమీప కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్ 41,674 ఓట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ స్థానంలో బీజేపీ తన పట్టును మరింత నిలుపుకుంది. ముస్లిం జనాభా దాదాపు 70 శాతం వరకు ఉన్న ముర్షిదాబాద్‌లోని రెజినగర్ స్థానాన్ని బీజేపీ భారీ మెజారిటీతో కైవసం చేసుకోవడం విశేషం. బీజేపీ అభ్యర్థి శంకరవ్ సర్కార్ మొత్తం 1,29,914 ఓట్లు సాధించి విజయదుందుభి మోగించారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, ఆమ్ జనతా ఉన్నయన్ పార్టీ అభ్యర్థి గోలామ్ నబీ ఆజాద్‌పై 75,816 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. గులామ్ నబీ ఆజాద్ 54,098 ఓట్లు (26.29%) పొందారు. సాధారణంగా ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో టీఎంసీ, కాంగ్రెస్ లేదా ఇతర ప్రాంతీయ పార్టీల మధ్యే ప్రధాన పోటీ ఉండేది. కానీ, తాజా ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఏకంగా 63.14 శాతానికి పైగా ఓట్లను రాబట్టి ఈ స్థానంలో చరిత్రాత్మక విజయం సాధించడం గమనార్హం.

# బీసీ రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు: మంత్రి పార్థసారథి

- స్థానిక ఎన్నికల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లకు సుప్రీంకోర్టు బ్రేక్
- ఈ అంశంపై ఏపీ ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేసిన సర్వోన్నత న్యాయస్థానం
- 34 శాతం కోటాకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసిన మంత్రి పార్థసారథి
- త్వరలో బీసీ గణన పూర్తి చేసి రిజర్వేషన్లు కల్పిస్తామన్న ప్రభుత్వం



**అమరావతి,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించరాదన్న నిబంధనను అధిగమించేందుకు అవసరమైన శాస్త్రీయ సమాచారాన్ని ప్రభుత్వం సమర్పించలేదని పేర్కొంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. దీంతో ప్రస్తుతానికి స్థానిక ఎన్నికల్లో 34 శాతం బీసీ కోటాను అమలు చేసేందుకు చట్టపరమైన ఆటంకాలు ఏర్పడ్డాయి. ఈ తీర్పు నేపథ్యంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పందిస్తూ, తమ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయపరంగా ముందుకెళ్లాలని సుప్రీంకోర్టు చెప్పింది. రిజర్వేషన్లు ఇవ్వొద్దని చెప్పలేదు. త్వరలోనే బీసీ గణన పూర్తి చేసి, దానికి ఆమోదం పొంది రిజర్వేషన్లు కల్పిస్తాం. స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోతాయి" అని ఆయన వివరించారు. ఈ సందర్భంగా వైసీపీపై మంత్రి విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యంపై, ఎన్నికలపై వైసీపీకి నమ్మకం లేదని, గత రెండున్నరేళ్లలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడలేదని ఆయన ఆరోపించారు. చట్టపరంగా ఇబ్బందులు ఎదురైనా, తెలుగుదేశం పార్టీ పరంగా బీసీలకు సముచిత రాజకీయ అవకాశాలు కల్పిస్తామని పార్థసారథి హామీ ఇచ్చారు.

# శిల్పకారుల జీవనోపాధికి గాంధీ శిల్ప్ బజార్ తోడ్పాటు

- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా
- శిల్పకారులకు స్థిరమైన ఆర్థిక అవకాశాలు: పసుపులేటి



**విజయవాడ, అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** సంప్రదాయ హస్తకళలను ప్రోత్సహించడంతో పాటు, శిల్పకారులు మరియు చేనేత కార్మికుల ఆదాయాన్ని పెంచేందుకు వారికి మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని చేనేత, జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా అన్నారు. తద్వారా భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడవచ్చని తెలిపారు. విజయవాడ పంట కాలువ రోడ్డులోని ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో లేపాక్షి గాంధీ శిల్ప్ బజార్ ప్రదర్శనను విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్ మోహన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ, ఇలాంటి ప్రదర్శనలు శిల్పకారులకు తమ నైపుణ్యాలను ప్రదర్శించడంతో పాటు, ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించే అవకాశం కల్పిస్తాయని చెప్పారు.

# అమరావతిలో చెస్ అకాడమీ ఏర్పాటుకు సహకరించండి

- మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేసిన ప్రఖ్యాత చదరంగ క్రీడాకారిణి కోనేరు హంపి



**అమరావతి,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** ప్రఖ్యాత చదరంగ క్రీడాకారిణి కోనేరు హంపి, తండ్రి అశోక్ శుక్రవారం ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. ఇటీవల జరిగిన చెస్ ఒలింపియాడ్-2026 మహిళల విభాగంలో భారత జట్టు కాంస్య పతకం, వ్యక్తిగత విభాగంలో కోనేరు హంపి బోర్డు-1లో కాంస్య పతకం కైవసం చేసుకోవడం పట్ల మంత్రి అభినందనలు తెలిపారు. అమరావతిలో చెస్ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం తరపున మద్దతుగా నిలవాలని కోనేరు హంపి చేసిన విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి.. ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

# హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

**విజయవాడ లీగల్, అక్టోబర్ 9 (వార్తాప్రభ):** ది. 25.12.2021 తేదీన ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధి పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో నగర్ బస్ టెర్మినల్ సమీపంలో ఘటన లో క్రైమ్ నెం. 1163 /2021 U/S 302 IPC కేసులో నిందితుడైన కందవల్లి నాగ శేషు (45సం.) పై నేరం ఋజువైనందున శుక్రవారం, అక్టోబర్ 9తేదీన గౌరవ 8వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ శ్రీమతి ఎన్. పద్మావతి గారు నిందితునికి జీవిత ఖైదు మరియు రూ. 2000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. కృష్ణా జిలా పెనమలూరు, గోసాల గ్రామంలో నివసించు ఫిర్యాది కుమారులు జిలాని, మస్తాన్ లు మరియు నిందితుడైన కందవల్లి నాగ శేషు ఆటో లు నడుపుతూ జీవిస్తుంటారు. మస్తాన్ ఆటో ను నిందితుడు శేషు అద్దెకు తిప్పుకుంటూ కొంత కాలంగా అద్దె డబ్బుల విషయంలో వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శేషు భార్యను జిలాని అసభ్యకరంగా మాట్లాడాడని కోపం పెంచుకున్న నిందితుడు శేషు ది. 25. 12. 2021 తేదిన ఆటో నగర్ బస్ టెర్మినల్ సమీపంలో జిలానితో గొడవ పడి తనతో తెచ్చుకున్న కత్తి తో జిలాని మెడ నరికినాడు. వెంటనే చుట్టుపక్కల వారు జిలానిని ఆసుపత్రికి తరలించారు. జిలాని చికిత్స పొందుతూ మరణించినాడు. సదరు ఘటనపై కేసు ఎస్.ఐ. జాన్ బాషా నమోదు చేశారు. ఈ దర్యాప్తులో బాగంగా నిందితుడైన కందవల్లి నాగ శేషు ను ది. 28. 12. 2021 తేదీన అరెస్ట్ చేసి న్యాయస్థానం నందు పటమట ఇన్స్పెక్టర్ సురేష్‌రెడ్డి హాజరుపరిచారు. ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. జగదీష్ , ప్రస్తుత ఇన్స్పెక్టర్ పవన్ కిషోర్, సి. యమ్. ఎస్. ఇనస్పెక్టర్ శ్రీ జగదీశ్వర రావు, అప్పటి పటమట ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి, ఎస్. ఐ. జాన్ బాషా మరియు సి. ఎం. ఎస్ సిబ్బంది ల పర్యవేక్షణలో 13 మంది సాక్షులను కోర్టులో విచారించడం జరిగింది.


మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No.13 / 2026 in O.S.No. 7 / 2026
Between:
మద్దాల రుషిక్ మైనరు అయినందున ఇతని తరపున ఇతని తల్లి మద్దాల ఈశ్వరమ్మ చట్టపరమైన సంరక్షకురాలిగా వ్యవహరిస్తున్నారు
------పిటీషనర్ / వాది
మరియు
గొర్రెల గిరిరాజు వగైరా
------రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
TO:-
5వ రెస్పాండెంట్ / ప్రతివాది :
కంటిపూడి బాలరాజు , S/o.మామిళ్ళు , R/o.గాంధీ బొమ్మ సెంటర్, మద్దాల హరిజనవాడ, గూడూరు గ్రామం మరియు మండలం, కృష్ణాజిల్లా.
పై నెంబరు పిటీషన్ లో 5వ రెస్పాండెంట్ / ప్రతివాది అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది 28.10.2026 నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం గం. 10.30ని.లకు పైకోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడునుబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పేర్ని సురేష్ బాబు
న్యాయవాది,మచిలీపట్నం.
సెల్ : 9346422969



మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No. 7 / 2026
Between:
మద్దాల రుషిక్ మైనరు అయినందున ఇతని తరపున ఇతని తల్లి మద్దాల ఈశ్వరమ్మ చట్టపరమైన సంరక్షకురాలిగా వ్యవహరిస్తున్నారు
------వాది
మరియు
గొర్రెల గిరిరాజు వగైరా
------ప్రతివాదులు
TO:-
5వ ప్రతివాది :
కంటిపూడి బాలరాజు , S/o.మామిళ్ళు , R/o.గాంధీ బొమ్మ సెంటర్, మద్దాల హరిజనవాడ, గూడూరు గ్రామం మరియు మండలం, కృష్ణాజిల్లా.
పై నెంబరు దావా లో 5వ ప్రతివాది అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది 28.10.2026 నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం గం. 10.30ని.లకు పైకోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీపరోక్షమున తీర్మానించ బడునుబడును.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వులప్రకారం)
పేర్ని సురేష్ బాబు
న్యాయవాది,మచిలీపట్నం.
సెల్ : 9346422969



దస్తావేజు పోయినది
ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, సత్యనారాయణపురం, శ్రీనగర్‌కాలనీ, డోరు నెం.21-10/3-35, 1వ లైన్ కాపురస్తురాలు పిన్నమశెట్టి సుధాకర్ గారి భార్య పిన్నమశెట్టి వెంకటలక్ష్మి అనే నేను ది.30-06-2026వ తేదీన మా ఇల్లు మారే సందర్భంలో నా భర్తగారైన పిన్నమశెట్టి సుధాకర్ గారి పేరుతో ది.23-06-2000న విజయవాడ జిల్లా రిజిస్ట్రారు ఆఫీసులో 1వ పుస్తకం, నెం.3159/2000గా రిజిస్ట్రేషన్ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజుతోపాటు కొన్ని కాగితములు కలిగిన కవర్ జారివడిపోయినది. పరిసర ప్రాంతాలలో ఎక్కడ వెదకిననూ ఒరిజినల్ దస్తావేజు కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికి తాకట్టు పెట్టలేదని, అన్యాక్రాంతములు చేయలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.
సెల్ నెం.9966446653



BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st floor, Sri Narayana Bhawanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-5300020.
Notice under section 17 of Securitization Act R/w Provisions of the Debts recovery Act and Debts Recovery Tribunal (Procedure) Rules, 1993, As Amended from time to time
Case N.O SA 408 OF 2026
1. Kolla Venkata Naga Syamalamba, W/o. Haranadh Babu, D.No. 1-179, Mother of (late) KVVS Naga Prasad, Hindu, Female, aged about 64 years, Indupalli Village, Unguturu Mandal, Krishna District, Andhra Pradesh, And another -- APPLICANTS
AND:
1. Authorized Officer
Bajaj Finance Limited, 2nd Floor, D.No. 32-9-17, Madhu Maha Laxmi Chambers, Jammichettu Center, Mogalrajapuram, Vijayawada 520 010.
And others -- RESPONDENTS
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
1.Authorized Officer
Bajaj Finance Limited, 2nd Floor, D.No. 32-9-17, Madhu Maha Laxmi Chambers, Jammichettu Center, Mogalrajapuram, Vijayawada 520 010.
2. The Manager
HDFC Life Insurance Office, upstairs of Passport Office, M.G. Road, Vijayawada An application under (under section 17 of the securitisation and reconstruction of financial assets and enforcement of security interest act, 2002 has been filed before this Tribunal A copy of application is enclosed.
Show cause to why the relief prayed for should not to granted you are required to file reply, if any in you defenses in the paper book form in two complete sets and produce all the documents and affidavit in your support in the Tribunal personally or through your duly authorized agent or legal practitioner and appear before this Tribunal
13/11/2026 at 10.30 A.m failing which the application shall be heard and decided in your absence. You are further directed to supply advance copy of the Reply to S.A to the Counsel for the Applicant.
(Given Under Registrar - Debts Recovery Tribunal, Visakhapatnam.
and the seal of this Tribunal on this 05-10-2026)
B.V. krishna Reddy, Advocate,
Power Pet, Eluru - 534006. Cell :9848689999

## ఐదవ రోజుకు చేరుకున్న న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు

● న్యాయవాదులకు సంఘీభావం తెలిపిన ఆర్టీసీ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు




**ఏలూరు,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** ఏలూరు బార్ అసోసియేషన్ లో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు విజయవాడ జోన్ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు సంఘీభావం తెలిపారు. నగరంలోని కోర్టు ప్రాంగణంలో జరుగుతున్న న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరుతూ గత ఐదు రోజులుగా నిరాహార దీక్షలు న్యాయవాదులు జిల్లా వ్యాప్తంగా చేస్తున్నారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ న్యాయవాదులకు వివిధ కారణాలతో కొంతమంది అభద్రతా భావం సృష్టించేందుకు ప్రయత్నించే నేపథ్యంలో దాడులు నిర్వహిస్తున్నారని వీటిని ఖండించారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ న్యాయవాద వ్యవస్థ స్వతంత్రంగా బలంగా పనిచేయాలంటే న్యాయవాదులకు భద్రత సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం జూనియర్ న్యాయవాదులకు నెలకు పదివేల రూపాయలు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వంలో ఐదు వేల రూపాయలు ఇచ్చారని తెలిపారు. న్యాయవాదులకు రక్షణ కోసం భౌతిక దాడులు నిర్వహించకుండా చట్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చట్టం కోసం ప్రభుత్వంపై బార్ కౌన్సిల్ సభ్యులు చర్చలు జరిపేందుకు సిద్ధపడుతున్నారని తెలిపారు.

## తోటచర్ల లో వైసిపి గుర్తింపు కార్డులు పంపిణీ...



**పెనుగంచిప్రోలు,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, మండల మాజీ ఎంపీపీ మార్కపూడి గాంధీ సంయుక్తంగా పిలుపునిచ్చారు. గ్రామంలోని పార్టీ కమిటీసభ్యులు ,అనుబంధ కమిటీ నాయకులకు శుక్రవారం గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , రెండున్నర సంవత్సరముల కూటమి పాలనను దుయ్యబట్టారు. చంద్రబాబు పాలనలో గ్రామీణ ప్రాంతాలలోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. సమస్యలను ప్రజలు చెబుతున్న పట్టించుకునేవారు కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం తధ్యమన్నారు. ఎన్నికలను అందరూ సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు .గత వైఎస్ఆర్సిపి పాలనలో చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. అక్రమ కేసులకు ఎవరూ భయపడవలసిన అవసరం లేదని ,ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమన్నారు. చంద్రబాబు సర్కార్ పై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు .జగన్ కుల మతాలకు తావు లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చారన్నారు .కూటమి నాయకులు వంద రూపాయలు తీసుకొని గుర్తింపు కార్డులు ఇస్తే, జగన్ పైసా కూడా తీసుకోకుండా ఐదు లక్షల బీమా పథకం కల్పించి గుర్తింపు కార్డులు ఇచ్చిన దమ్మున్న నాయకుడు జగన్ అని అన్నారు. ఒక్క తోట చర్ల గ్రామానికి 170 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గుర్తింపు కార్డులు వచ్చాయన్నారు .చంద్రబాబు నాయుడు పదేపదే చెప్పే అమరావతి తప్ప రాష్ట్రంలో సంక్షేమ పథకాలు విషయంలో శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల వైయస్సార్ సిపి నాయకులు ఊట్ల నాగేశ్వరరావు ,మండల స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ ఆరే. సాయి గోపి .గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్తినేని హనుమంతరావు, గ్రామ నాయకులు కు నగుంట్ల కోటేశ్వరరావు ,కు నగుంట్ల శ్రీనివాసరావు ,కుంటముక్కల శ్రీనివాసరరావు,సామినేని శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు...

## ఎస్.పి.కి ట్రాఫిక్ ఉల్లంఘనలు, ప్రజారక్షణకు పలు సూచనలు చేసిన న్యాయవాదులు



**మార్కాపురం, అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** అడ్వకేట్లు నటుకుల శ్రీనివాస్,ఎన్. హర్షిత, అడ్వకేట్ పి. నాగర్జున యాదవ్, షేక్ జాఫర్ మరియు లా స్టూడెంట్ ఎమ్. అంజిరెడ్డి తో కలిసి మార్కాపురం ఎస్.పి. పంకజ్ మీనా ని, ఓ.ఎస్.డి.నవజ్యోత్ మిశ్రా ని వారి కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు మరియు ప్రజల రక్షణకు సంబంధించిన పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళగా, ఎస్.పి. చాలా సానుకూలంగా స్పందించారు.

## వైసిపి నేత స్వర్గీయ కాకుమాను రాజశేఖర్ కు ఘన నివాళి..



**పెనుగంచిప్రోలు,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** ఒంగోలు లోని జానెట్ చెర్చ్ ఆవరణలో రాష్ట్ర వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు, మాజీ లిడ్ కాప్ కార్పొరేషన్ చైర్మన్ స్వర్గీయ కాకుమాను రాజశేఖర్ అన్న దశ దిన కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్ర పటం వద్ద రాష్ట్ర వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ నెడ్ కాప్ కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ వేల్పుల రవి కుమార్ ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్, పార్టీ రాష్ట్ర ఎస్ సి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకరావు, రాజశేఖర్ సోదరులు కాకుమాను శిఖమణి వేల్పుల విజయ్ కుమార్, కన్నె గంటి జీవరత్నం (రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి,న్యాయవాది) ముసుగు ప్రసాద్ ఆంధ్ర యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్, వెంకట్ విశాఖపట్నం, శీలం శ్రీరాములు ఎన్ టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శి, బెజవాడ శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, శ్రీ అభి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి హుండీ ఆదాయం 488103 రూపాయలు



**విస్సన్నపేట,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీ ఆదాయం లెక్కించగా 488103 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో వి డి డి ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ టి అనురాధ శివాలయ చైర్మన్ వెంపటి శ్రీకృష్ణ జనార్ధన రావు మరియు టిడిపి యువ నాయకులు వేమన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి విషయంలో సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి-ఎస్ ఐ అర్జున రాజు





**విస్సన్నపేట,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** నేటి సమాజంలో ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న వారిలో ఎక్కువమంది సైబర్ క్రైమ్ బారిన పడుతున్నారని ప్రతి ఒక్కరూ ఆచితూచి అడుగు వేయాలని ఎస్ఐ అర్జున రాజు కెవిఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజ్ మీటింగ్ హాల్ లో జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి అవగాహన కల్పించారు. ఇష్టంగా చదువుకొని కన్నవారికి ఉన్న ఊరుకు చదువుకున్న విద్యాసంస్థకు మంచి పేరు తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ వినియోగ సమాచారాన్ని తెలియజేస్తే పోలీసు శాఖ ఆధ్వర్యంలో తగు పారితోషం అందించడం జరుగుతుందని చెప్పారు. హెల్మెట్ లేకుండా వాహనాలపై డ్రైవింగ్ చేయవద్దని రాష్ డ్రైవింగ్ వల్ల ప్రాణాలకు ముప్పు ఉంటుందని ప్రతి ఒక్కరూ ప్రతి విషయంలోనూ సంపూర్ణ అవగాహనతో ఉండాలన్నారు. రోడ్ సైడ్ రోమియోలు వలే ఉండే వారి ప్రేమలో పడవద్దు అని తల్లిదండ్రులకు ఇచ్చిన పెండ్లి సంబంధాలను చేసుకోవాలని చెప్పారు. త్రిశూల వ్యూహం లో భాగమైన లీవ్ టీజింగ్ డ్రగ్స్ మరియు రాష్ డ్రైవింగ్ తదితర అంశాల గురించి ఎస్ ఐ అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన సైబర్ క్రైమ్ అవగాహనర్యాలీ కార్యక్రమంలో కె.వి.ఆర్ విద్యాసంస్థల అధినేత కే వెంకటేశ్వరరావు (కె.వి.ఆర్) అధ్యాపక సిబ్బంది జ్యోతి కె.వి.ఆర్, అరుణ, చెన్నకేశవ, రమ్య, ఉషారాణి, రామకృష్ణ, ప్రియాంక విద్యార్థిని విద్యార్థులు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎం అండ్ హెచ్వో కార్యాలయంలో మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**కాకినాడ,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. కె. అనిత పాల్గొని, మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ సెంటర్ హెడ్ ఎన్. ఆంజనేయస్వామి (అంజిబాబు) పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో మెడికవర్ హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని ఉచిత వైద్య సేవలు అందించారు.ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డా. చెన్నకేశవ రావు, ప్రముఖ గైనకాలజిస్టు డా. సుజనా నిమ్మకాయల, ప్రముఖ రుమటాలజిస్టు డా. వంశీకృష్ణ, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా. రామ్ ప్రసాద్ పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడం, వివిధ ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడం ఈ వైద్య శిబిరం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ లైఫ్ డా. అగర్వాల్ ఐ హాస్పిటల్, ఏపీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వారు ఈ మెగా వైద్య శిబిరంలో పాల్గొని వారి సేవలు అందించారు.

## భవన నిర్మాణ కార్మికుల భవనానికి వైఎస్ఆర్సిపి మాజీ కౌన్సిలర్ ఆర్థిక సాయం



**తిరువూరు టౌన్,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తూ వైఎస్ఆర్సిపి మాజీ కౌన్సిలర్, ప్రముఖ శిల్పి మోదుగు ప్రసాద్ ముందుకొచ్చారు. తిరువూరు పట్టణంలో నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికుల భవన నిర్మాణానికి రూ.10,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని మండల భవన నిర్మాణ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు వేముల రమేష్ (యేసు)కు మోదుగు ప్రసాద్ అందించారు. కార్మికుల కోసం చేపట్టిన భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్వచ్ఛ కోనేరు పర్యావరణానికి మార్గదర్శకుడు ఆయనే వైభవ్ జ్యూయలరీ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు





**విస్సన్నపేట,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కోనేరు ఓపెన్ జిమ్ వాకింగ్ ట్రాకర్లకు వందలాది ఫల పుష్ప ఔషధ మొక్కలను అందించి గ్రీనరీకి బ్రాండ్ అంబాసిడర్ గా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు, తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్, వైభవ్ జ్యూయలరీ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు నిలవటం జరిగింది. సంపూర్ణ ఆరోగ్యానికి కేరాఫ్ అడ్రస్ గా కూటమి ప్రభుత్వ పరిపాలనలో స్వచ్ఛ కోనేరు వాకింగ్ ట్రాకర్ నిలిపే లక్ష్యంలలో భాగంగా ఎంపీడీవో సిహెచ్ చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎస్ఐ అర్జున రాజు సంయుక్త కృషితో పాటు లాభా పేక్ష లేని కాంట్రాక్టర్ లలితా సూపర్ మార్కెట్ పార్ట్నర్ కే రామకృష్ణ కృషి మరువలేనిది మరుపు రానిది మహోన్నతమైనదని వాకర్స్ అనుకుంటున్నారు. డాక్టర్ ఎన్టీ వెంకటేశ్వరరావు (శ్రీకృష్ణ క్లే ప్రొడక్ట్స్ అనుబంధ సంస్థ ఇంటర్ లాక్ బ్రిక్స్ తయారీ కేంద్రం) రింగు గ్రిల్స్ వితరణ అందించటం,ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు 3 లక్షల రూపాయల విలువ కలిగిన కంచె అందజేత, శ్రీ శ్రీనివాస సిటీకేబుల్ అధినేత కర్నాటి శ్రీనివాస చక్రవర్తి రెండు టన్నుల నర నాచు పువ్వులు ఏర్పాటు చేయుట, సామాజిక కార్యకర్త జగ్గవరపు రంగారెడ్డి ప్రధాన గేటు వితరణ, సహకార సంఘ అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్ ప్లేగ్రౌండ్ గోడలకు రంగు రంగుల బొమ్మలు వేయించేందుకు ముందుకు రావడం స్వచ్ఛ కోనేరు అభివృద్ధిలో మూల స్తంభాలుగా నిలవడం సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కాంట్రాక్టు వైద్య ఉద్యోగుల ధర్నాకు మాల మహానాడు మద్దతు

● కరోనాలో వీరి వైద్య సేవలు మరువలేనివన్న రత్నాకర్





**కాకినాడ,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్టు వైద్య ఉద్యోగులు చేస్తున్న నిరసన దీక్ష శుక్రవారంతో ఐదవ రోజుకు చేరింది. శుక్రవారం కాకినాడలోని ధర్నా చౌక్ వద్ద ఆంధ్ర ప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ కాంటాక్ట్ వైద్య ఉద్యోగులు జేఏసీ ఆధ్వర్యంలో ఈ దీక్షను కొనసాగిస్తున్నారు. వీరికి మద్దతుగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ హాజరై వారికి సంఘీభావాన్ని ప్రకటించి ధైర్యం చెప్పారు. కరోనా సమయంలో వారి సేవలను మరువలేవని చెప్పారు. వైద్య ఉద్యోగులు ఆరోగ్యపరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా రోగులకు సేవలను అందించారని కొనియాడారు. ప్రభుత్వం తక్షణమే వీరి సేవలను పరిగణలో తీసుకొని రెగ్యులర్ చేయాలని రత్నాకర్ సూచించారు. అనంతరం రత్నాకర్ సంఘీబావానికి ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ధన్యవాదాలు ప్రకటించారు.

# జిల్లా పరిషత్ చైర్మన్ రేసులో బొర్రా ఈశ్వరరావు..!

● జిల్లా పరిషత్ చైర్మన్ కోసం పెరుగుతున్న ఆశావాహులు.. ● వార్డు సభ్యుడి నుంచి మండల పరిషత్ అధ్యక్షుడి వరకు.. సుదీర్ఘ రాజకీయ అనుభవం..

● టీడీపీ సీనియర్ నాయకుడిగా గుర్తింపు.. జిల్లా పరిషత్ పీఠంపై ఆశలు!

**అమలాపురం,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలవుతున్న నేపథ్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి సంబంధించి పలువురు రాజకీయ నాయకుల పేర్లు చర్చకు వస్తున్నాయి. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కాపు సామాజిక వర్గానికి చెందిన బొర్రా ఈశ్వరరావు పేరు రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంటోంది. గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు వివిధ పదవుల్లో పనిచేసిన అనుభవం ఆయనకు ఉండటంతో జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి ఆయన పేరు పరిశీలనలోకి వస్తుందనే చర్చ ఆసక్తిని రేకెత్తిస్తోంది.

**వార్డు సభ్యుడి నుంచి మండల పరిషత్ అధ్యక్షుడి వరకు..** బొర్రా ఈశ్వరరావు రాజకీయ ప్రస్థానం గ్రామస్థాయి ప్రజాప్రతినిధిగా ప్రారంభమైంది. తొలుత వార్డు సభ్యుడిగా ప్రజలకు సేవలందించిన ఆయన, మరో సారి పేరూరు గ్రామం ఉపసర్పంచ్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. గ్రామపంచాయతీ పాలనలో ప్రత్యక్ష అనుభవాన్ని సంపాదించుకున్న ఆయన, తదుపరి రాజకీయ ప్రయాణంలో అమలాపురం మండల పరిషత్ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. వార్డు సభ్యుడిగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం ఉపసర్పంచ్ పదవిని దాటి మండల పరిషత్ అధ్యక్షుడి స్థాయికి చేరుకోవడం ఆయన రాజకీయ అనుభవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. గ్రామస్థాయి సమస్యల నుంచి మండల పరిధిలోని అభివృద్ధి, ప్రజాప్రతినిధుల సమన్వయం, స్థానిక సంస్థల పాలన వరకు వివిధ అంశాలపై ఆయనకు అవగాహన ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

**స్థానిక సంస్థల పాలనపై అనుభవం..** గ్రామపంచాయతీ, మండల పరిషత్ వంటి స్థానిక సంస్థల్లో పనిచేసిన నాయకులకు క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై ప్రత్యక్ష అవగాహన ఉంటుంది. ఈ నేపథ్యంలో బొర్రా ఈశ్వరరావుకు ఉన్న గత అనుభవం జిల్లా పరిషత్ వంటి ఉన్నత స్థానిక సంస్థలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామీణ మౌలిక సదుపాయాలు, ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడం వంటి అంశాలు స్థానిక సంస్థల పాలనలో కీలకమైనవి. ఆయా స్థాయిల్లో పనిచేసిన అనుభవం కలిగిన నాయకులు జిల్లా స్థాయి అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలోనూ, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయంలోనూ కీలక పాత్ర పోషించే అవకాశం ఉంటుంది.

**టీడీపీలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు..** తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందిన బొర్రా ఈశ్వరరావు పేరు ప్రస్తుతం జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి సంబంధించి చర్చకు రావడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ పట్ల ఆయనకున్న అనుబంధం, గతంలో నిర్వహించిన ప్రజాప్రతినిధి పదవుల అనుభవం ఆయన రాజకీయ బలంగా పరిగణించబడుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో పార్టీకి క్షేత్రస్థాయిలో అనుభవం ఉన్న నాయకుల అవసరం ఉంటుంది. గ్రామీణ రాజకీయాలపై అవగాహన, పట్టుతో పాటు ప్రజాప్రతినిధిగా పనిచేసిన నాయకులకు పార్టీ నాయకత్వం ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



**సామాజిక సమీకరణాల్లోనూ ప్రాధాన్యత..** కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా బొర్రా ఈశ్వరరావు పేరు చర్చకు రావడం కూడా రాజకీయ సమీకరణాల పరంగా ప్రాధాన్యత అంశంగా భావిస్తున్నారు. జిల్లాలోని వివిధ సామాజిక వర్గాలు, ప్రాంతీయ సమీకరణాలు, పార్టీ బలాబలాలు స్థానిక సంస్థల పదవుల ఎంపికలో ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే సామాజిక వర్గం ఒక్కటే పదవిని నిర్ణయించే అంశం కాదు. పార్టీ పట్ల నిబద్ధత, రాజకీయ అనుభవం, కోనసీమ ప్రజలతో సంబంధాలు, స్థానిక నాయకుల మద్దతు, పార్టీ అధిష్ఠానం నిర్ణయం వంటి అంశాలు కూడా కీలకంగా మారనున్నాయి. జిల్లా పరిషత్ చైర్మన్ పదవిపై ఆసక్తికర చర్చ వార్డు సభ్యుడిగా ప్రారంభించి, పేరూరు సర్పంచ్‌గా, అమలాపురం మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉన్న బొర్రా ఈశ్వరరావు పేరు జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి సంబంధించి చర్చలోకి రావడం ఆయన రాజకీయ ప్రస్థానంలో మరో కీలక మలుపుగా భావించవచ్చు. గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవం జిల్లా స్థాయి బాధ్యతలకు ఎంతవరకు ఉపయోగపడుతుందనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ వ్యూహాలు, రిజర్వేషన్లు, రాజకీయ సమీకరణాలు, అధిష్ఠానం నిర్ణయాలు ఈ పదవి ఎంపికలో కీలకంగా మారనున్నాయి. ప్రస్తుతం బొర్రా ఈశ్వరరావు పేరుపై చర్చ సాగుతున్నప్పటికీ, జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి ఆయన అభ్యర్థిత్వం అధికారికంగా ఖరారైనట్లు నిర్ధారణ లేదు. పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది వేచి చూడాల్సి ఉంది. మొత్తంగా.. వార్డు సభ్యుడి నుంచి ఉపసర్పంచ్‌గా, అక్కడి నుంచి అమలాపురం మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎదిగిన బొర్రా ఈశ్వరరావు రాజకీయ అనుభవం ఇప్పుడు జిల్లా పరిషత్ చైర్మన్ పదవిపై చర్చకు దారితీస్తోంది. పార్టీ అధిష్ఠానం ఆశీస్సులు, రాజకీయ సమీకరణాలు అనుకూలిస్తే ఆయన పేరు మరింత ప్రాధాన్యత సంతరించుకునే అవకాశం ఉందన్న అభిప్రాయాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

**ఎమ్మెల్యే అనుచరునిగా ప్రత్యేక గుర్తింపు..** కూటమి పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలోనూ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు పిలవగానే పలికే అనుచరునిగా, తెలుగుదేశం పార్టీ వీరాభిమానిగా బొర్రా ఈశ్వరావుకు మంచి గుర్తింపు ఉన్నాయి. ఇవన్నీ ఈశ్వరరావుకు కలిసి వచ్చే అంశాలుగా పార్టీలో చర్చ జరుగుతోంది..

# సాయి ఎక్సలెంట్‌లో బతుకమ్మ సంబరాలు!

**చిట్టి చేతుల్లో రంగురంగుల బతుకమ్మలు**
**సాంప్రదాయ దుస్తుల్లో చిన్నారుల కనువిందు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు, నృత్యాలతో సందడి చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆరెబోయిన కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, విద్యార్థులకు చిన్ననాటి నుంచే మన సంస్కృతిపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యతో పాటు డిజిటల్ తరగతులు, నవోదయ, గురుకుల, సైనిక్, ఏకలవ్య పాఠశాలల ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వీట్లు పంచుకుని వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆరెబోయిన నాగలక్ష్మి, ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు ఇంటర్నెట్ కనెక్షన్ అందజేయడం అభినందనీయం.

**అమ్మపురం గ్రామ సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి.**
**వైఫై ఇంటర్నెట్ కనెక్షన్ దాత వార్డ్ మెబర్ కోటగిరి చైతన్య కృష్ణమూర్తి.**



**తొర్రూరు అక్టోబర్ 09 (వార్తాప్రభ):** విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం వైఫై ఇంటర్నెట్ కనెక్షన్ పాఠశాలకు అందజేయడం అభినందనీయమని అమ్మపురం గ్రామ సర్పంచ్ ముద్ర సునీత వీరారెడ్డి అన్నారు. శుక్రవారం వార్డు మెంబర్ కోటగిరి చైతన్య కృష్ణమూర్తి ప్రభుత్వ పాఠశాలకు వైఫై ఇంటర్నెట్ కనెక్షన్ ను ప్రధానోపాధ్యాయులు కొండ నాగ మల్లయ్య కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాలకు ఏ అవసరాలు ఉన్నాయో తెలుసుకొని మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. వైఫై ఇంటర్నెట్ కనెక్షన్ అందజేసిన వార్డు మెంబర్ కోటగిరి చైతన్య కృష్ణమూర్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# గోపన్ పల్లి సర్వేనెంబర్ 21 లో ఆక్రమణల పై చర్యలు తీసుకోండి

**- గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ వి గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 9 (వార్తాప్రభ):**గోపన్‌పల్లి సర్వే నంబర్ 21లోని శ్మశానవాటిక, ప్రభుత్వ భూమి, సహజ నాలా ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి శేరిలింగంపల్లి ఎమ్మార్వో మహిపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆకృతి కన్స్ట్రక్షన్ చేపడుతున్నట్లు ఆరోపణలు ఉన్న నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఆక్రమణలు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములు, శ్మశానవాటికలు, నాలాలు ప్రజా అవసరాలకు సంబంధించినవని, వాటిని పరిరక్షించడం అధికారుల బాధ్యతని గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖలు సమన్వయంతో సర్వే నిర్వహించి భూమి హద్దులు, శ్మశానవాటిక విస్తీర్ణం, నాలా అసలు మార్గాన్ని అధికారిక రికార్డుల ఆధారంగా నిర్ధారించాలని కోరారు. నాలా ఆక్రమణలతో వర్షాకాలంలో వరద ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని, శ్మశానవాటికకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పేట్‌బషీరాబాద్ సీఐ శ్రీధర్ రెడ్డికి బీఆర్ఎస్ నేతల శుభాకాంక్షలు: శాలువాతో ఘన సత్కారం



**పెట్ బషీరాబాద్, అక్టోబర్ 9, (వార్తాప్రభ) :** పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్టేషన్‌కు చేరుకున్న ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉండాలని కోరారు. ప్రజలకు మరింత చేరువై బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కుంట సిద్ధిరాములు, చంద్రశేఖర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్యతే యూనియన్ కు బలం

**- తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ డిపో గౌరవాధ్యక్షులు రాగం నాగేందర్ యాదవ్**







**శేరిలింగంపల్లి,అక్టోబరు 9 (వార్తాప్రభ):**తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల సందర్భంగా హెచ్‌సీయూ డిపోలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్, యూనియన్ గౌరవాధ్యక్షుడు రాగం నాగేందర్ యాదవ్ సందర్శించారు. ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని, కార్మికుల ఐక్యతే యూనియన్ బలమని పేర్కొన్నారు. అనంతరం తన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కార్మికులకు, సిబ్బందికి స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు టి. మనోహర్, కార్యదర్శి వై.ఎస్. బసప్ప, యూనియన్ నాయకులు నాగిరెడ్డి, మహేష్‌గౌడ్, ప్రసాద్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్వయంకృషి ఆశ్రమాన్ని సందర్శించిన జడ్జి ప్రియాంక...

**జవహర్ నగర్, అక్టోబర్ 9(వార్తా ప్రభ)**మేడ్చల్ - మల్కాజిగిరి న్యాయ సేవాధికారిక సంస్థ చైర్మన్ వి. బాలభాస్కర్ ఆదేశానుసారం సీనియర్ సివిల్ జడ్జి, సంస్థ కార్యదర్శి జీ ఎస్ ఎల్ ప్రియాంక... ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కారించుకుని జవహర్ నగర్ లోని స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ లో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంకృషి సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మానసిక దివ్యాంగులు ప్రత్యేక అవసరాలు గలిగే విద్యార్థుల శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. విద్యార్థులకి కల్పిస్తున్న వసతులు ,విద్య, వారు స్వయం శక్తితో ఎదిగేలా సంస్థ అందిస్తున్న చేయూతను తెలుసుకున్నారు . మానసిక దివ్యాంగులు అన్ని రంగాల్లో ఎదిగేలా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు న్యాయ సేవాధికారిక సంస్థ సేవలు, చట్టాలపై అవగాహన కల్పించారు. దివ్యాంగులకు అందించే ఉచిత న్యాయ సేవలను ఎలా వినియోగించుకోవాలో తెలియజేశారు. అంతకు ముందు విద్యార్థుల తరగతి గదులను, వారు నేర్చుకుంటున్న అంశాలను జడ్జి ప్రియాంక స్వయంగా పరిశీలించారు. నిస్వార్థంగా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సేవలందిస్తున్న సంస్థ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో స్వయంకృషి వ్యవస్థాపకులు మంజుల కళ్యాణ్, న్యాయ సేవాధికార సంస్థ నామినేటెడ్ సభ్యులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# డంపింగ్ యార్డు ఎత్తివేతకై అఖిల పక్ష నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలి

**● మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారికి సోమవారం రోజు ప్రజావాణిలో సమర్పించే వినతిపత్రంలో డిమాండ్ చేయనున్న జేపిసి. ● చైర్మన్ షేక్ షావలి అధ్యక్షతన జరిగిన బాగస్వామ్య సంస్థల కో కన్వీనర్ల సమావేశం.**



**జవహర్ నగర్, అక్టోబర్ 9(వార్తా ప్రభ)**జవహర్ నగర్ రాంకీ డంపింగ్ యార్డు ఎత్తివేతకై గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎంపి ఈటేల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అధికార పార్టీ డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిల పక్షం చేసిన నిర్ణయాలను వెంటనే అమలు చేయాలని జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటి(జేపీసీ) బాగస్వామ్య సంస్థలకు చెందిన నేతలు డిమాండ్ చేశారు. 2026, అక్టోబర్-09, శనివారం రోజు, కీసర సర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ, ప్రగతినగర్, నీలం రాంచంద్రయ్య భవన్ లో చైర్మన్ షేక్ షావలి(ఐ.ఎఫ్.టి.యు) అధ్యక్షతన జరిగిన సమావేశంలో కన్వీనర్ ఉమామహేష్(సిపిఐ), కోశాధికారి పి.శివబాబు(ఐ.ఎఫ్.టి.యు), గౌరవ సలహాదారులు ఎస్.కె.మీరా, రావల్ కోల్ నర్సింహ్మ గౌడ్, కో కన్వీనర్స్ గడ్డం సదానందం (సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్), వై.మల్లేష్(ఏ.ఐ.ఎఫ్.టి.యు.), కొన్నెవేణు (జర్నలిస్ట్), గడిపే సునీత (పిఓడబ్ల్యూ(విముక్తి)), వి.ప్రవీణ్(టియుసిఐ), డి.జాన్(పికెఎం), చంద్రమౌళి(పిడిఎం), మహ్మద్ పాషామియా(ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ), జయసుధ (పిఓడబ్ల్యూ), డి.స్వరూప(పిఓడబ్ల్యూ) ఎం.డి.జావేద్(బహుజన రక్షణ సమితి), షేక్ మస్తాన్ బీ (కార్మిక మహిళా సమాఖ్యా), బండకింది సింగరయ్య గౌడ్(బహుజన సత్త), మబ్బు బాలు(టివిఐవి), సురేందర్(విఆర్ఆర్ హోమ్స్), మహ్మద్ రషీద్(జర్నలిస్ట్) తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు. సినిమా యాక్టర్ నానపటేకర్ కు మరియు డంపింగ్ యార్డు ప్రభావిత ప్రాంతాల్లో అనారోగ్యాలతో మరణించిన బొల్లం కృష్ణ లాంటి వారికి సంతాప సూచికంగా రెండు నిముషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. జూలై-26న జరిగిన డంపింగ్ యార్డు వ్యతిరేక సదస్సు తర్వాత పోరాట కమిటీలో ప్రజల ప్రత్యేక్ష బాగస్వామ్యం కొరకు తీవ్రంగా చేసిన కృషిని తెలియజేశారు. బలమైన డంపింగ్ యార్డు వ్యతిరేక ఉద్యమ నిర్మాణానికి భవిష్యత్ కార్యచరణను రూపొందించు కొన్నామని పేర్కొన్నారు. సోమవారం రోజు మల్కాజిగిరి మున్సిపల్ కమీషనర్ కి ప్రజావాణిలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించ బోతున్నట్లు ప్రకటించారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం డంపింగ్ యార్డు ఎత్తివేతకై ఏర్పాటు చేసిన అఖిలపక్ష కమిటి ఉత్తుత్తి కమిటిగా మార్చకుండా, ఆ కమిటీ చేసిన న్యాయమైన, ప్రజాస్వామికమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనియెడల మరో అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, సమగ్రంగా ప్రజా అభిప్రాయ సేకరణ జరిపి, శాశ్వతంగా డంపింగ్ యార్డును జవహర్ నగర్ ప్రాంతం నుండి తొలగించాలని తెలియజేశారు. చెత్త డంపింగ్ యార్డు నుండి వెదజల్లే కంటికి కనిపించని విష వాయులు, పొగలు, దుర్వాసన, కలుషిత నీరు, గాలి వల్ల ప్రత్యక్షంగా 10 లక్షలు, పరోక్షంగా 30 లక్షల మంది ప్రజాల ప్రాణాలకు ప్రమాదకరంగా మారడమే గాకుండా, వారంలో తీవ్ర అనారోగ్యానికి గురై లన్స్, కడ్ని లాంటి వ్యాదులతో ఇద్దరు లేదా ముగ్గురు మరణిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి మరణాలపై ప్రభుత్వం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచిత వైద్యం, త్రాగు నీరు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పర్యావరణాన్ని, ప్రకృతిని, రాజ్యాంగ విలువలను ధ్వంసం చేసి, జీవించే హక్కును కాలరాస్తున్న రాంకి యాజమాన్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినంగా వ్యవరించాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డు ప్రభావిత ప్రాంతాల ప్రజలు జేపిసి చేస్తున్న శ్రమను గుర్తించి, స్వచ్ఛందగ డంపింగ్ యార్డు ఉద్యమంలో బాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నం

**ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన జగద్గిరిగుట్ట పోలీసులు**

**జగద్గిరిగుట్ట, అక్టోబర్ 9, (వార్తాప్రభ) :** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్వే నంబర్ 307లో గల ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

**రిమాండ్‌కు నిందితులు** సర్వే నంబర్ 307లోని ప్రభుత్వ స్థలాలను రాజు, రాజేందర్ అనే వ్యక్తులు అక్రమంగా కబ్జా చేస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. అనంతరం సమగ్ర దర్యాప్తు చేపట్టి, నిందితులు ఇద్దరినీ అరెస్ట్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలని చూస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ఆక్రమణదారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని జగద్గిరిగుట్ట స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్హెచ్ఓ) హెచ్చరించారు. ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు.

# ఏఎస్ పేట లో వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ

**లైసెన్సులు పరిశీలన..మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు**



**అనుమసముద్రంపేట అక్టోబర్ 09 (వార్తాప్రభ)**వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఏఎస్పేట ఎస్సై షేక్ జిలాని హెచ్చరించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి మెయిన్ బజార్లో వాహనాలను తనిఖీ చేశారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదని తెలిపారు. స్థానిక నగరా ఖానా సెంటర్లో ఏర్పాటు చేసిన ఆటో స్టాండ్ వల్ల తమ వ్యాపారానికి ఇబ్బందిగా ఉందని నాలుగైదు ఆటలు షాపులకు అడ్డం పెడుతున్నారని ఆటో స్టాండ్ నగర కాల్ సెంటర్లో తొలగించాలని స్థానిక వ్యాపారులు ఎస్సై దృష్టికి తెచ్చారు. దాంతో స్పందించిన ఆయన మాట్లాడి స్టాండ్ అక్కడ నుంచి మార్పిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని కోరారు. ఆయనతో పాటు హెడ్ కానిస్టేబుల్ దాసు సిబ్బంది పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# ప్రతి గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభించాలి

**జూన్ 2027 వరకు పనులు గుర్తించాలి: డీఆర్‌డీఓ విద్యా చందన**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వికసిత్ భారత్ గ్రామీణ ఉపాధి, జీవనోపాధి పథకం కింద జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, ప్రతి ఆవాస ప్రాంతంలో ఉపాధి పనులు ప్రారంభించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యా చందన అధికారులను ఆదేశించారు. పని కోరే ప్రతి ఒక్కరికీ జూన్ 2027 వరకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన పనులను ముందుగానే గుర్తించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించాలని, ప్రతి గ్రామంలో 40 నుంచి 60 మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పథకం కింద ఏడాదికి 125 రోజుల వరకు ఉపాధి కల్పించడంతోపాటు, కొలతల ఆధారంగా రోజుకు రూ.308 కూలి చెల్లించనున్నట్లు తెలిపారు.

**నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం** ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంట కుంట, ప్రతి గ్రామానికి ఊట కుంట నిర్మించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పొలం బాటలు, కందకాలు, కాలువల మరమ్మతులు, చెరువుల్లో పూడికతీత పనులను చేపట్టాలని ఆదేశించారు. వ్యక్తిగత లబ్ధిదారులకు కంపోస్టు గుంతలు, పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్ల షెడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని తెలిపారు. నిధులు మంజూరైన స్వయం సహాయక సంఘాల భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయ పనులు తగ్గిన నేపథ్యంలో ఉపాధి కోరే ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని, పనుల అమలులో నిర్లక్ష్యం వహించకుండా గ్రామీణ ఉపాధి కల్పనతోపాటు శాశ్వత ఆస్తుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని విద్యా చందన ఆదేశించారు.

# పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలది.

**-పాఠశాల ప్రధానోపాధ్యాయులు జై లక్ష్మీనారాయణ.**
**జిల్లా పరిషత్ తొర్రూరు ప్రభుత్వ హైస్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు.**



**తొర్రూరు అక్టోబర్ 09 (వార్తాప్రభ):** పూలను పూజించే సంస్కృతి తెలంగాణ ప్రజలదని... సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగను తెలంగాణ ప్రజలు నిర్వహిస్తారని తొర్రూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో బతుకమ్మ సంబరాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన, గౌరవభావం పెంపొందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. లక్ష్మీనారాయణ నాయకత్వం వహించగా, ఉపాధ్యాయ కార్యదర్శి ఏ. బ్రహ్మానంద రెడ్డి కార్యక్రమ నిర్వహణలో భాగస్వాములయ్యారు. కార్యక్రమ ఇన్‌చార్జులుగా ఏ. జ్యోతి, ఎం. విజయ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. లింగమూర్తి, పి. శ్రీనివాస్, ఎం. రేణుకా దేవి, కె. జ్యోతి, కె. అనిల్ కుమార్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.-

# కల్యాణ్స్ పాఠశాలలోముందస్తు బతుకమ్మ వేడుకలు

**తెలంగాణ ప్రతీక బతుకమ్మ పండుగ ప్రిన్సిపాల్ ఠాకూరు కిన్నెర**





**పఠాన్ చెరు,అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పఠాన్ చెరు మండలంలోని సాయి కాలనీలో కళ్యాణ్స్ పాఠశాలలో వైభవంగా బతుకమ్మ సంబరాలను ఎంతో సంప్రదాయంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఎంతో ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ఉత్తమ బతుకమ్మకు నిలిచిన 2వ తరగతి విద్యార్థి దేవులపల్లి వామిక శ్రీ వర్ష, ప్రిన్సిపాల్ ఠాకూరు కిన్నెర చేతుల మీదిగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిన్నెర, మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ ప్రతీకగా ప్రకృతి పూల పండుగ బతుకమ్మ,అని అన్నారు. తెలంగాణ అంటేనే సాంప్రదాయలకు నిలయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శ్రీలత, జారిన, ఇంద్ర,భాగ్యశ్రీ, శిరీష, భాగ్యలక్ష్మి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## డీలిమిటేషన్ బిల్లు కోల్డ్ స్టోరేజ్ కేనా ?

దేశంలో అనూహ్యమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెల వరకూ కమలం పార్టీ ఫుల్ జోష్ లో ఉంది. అందుకే ఏప్రిల్ నెల 16 17 తేదీలలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించి మరీ డీలిమిటేషన్ బిల్లుని ఆమోదించుకోవడానికి చూసింది. అయితే అక్కడే కథ అడ్డం తిరిగింది. ఇండియా కూటమి పార్టీలతో పాటు ఇతర విపక్షాలు అన్నీ ఐక్యంగా నిలబడడంతో ఎన్డీయే 298 ఓట్లకే పరిమితమై బిల్లు వీగిపోయింది. మొత్తం లోక్ సభ ఎంపీలలో సభకు హాజరైన వారి నుంచి మూడింట రెండు వంతుల సభ్యుల మద్దతు డీలిమిటేషన్ వంటి రాజ్యాంగ సవరణ బిల్లులకు అవసరం అవుతుంది. అయితే సరిపడా మద్దతు లేకపోవడంతో బీజేపీ మరో కొత్త వ్యూహానికి తెర తీసింది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో అధికారాన్ని హస్తగతం చేసుకున్న బీజేపీ అక్కడ బలంగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీని అడ్డంగా చీల్చింది. అందులో నుంచి 20 మంది ఎంపీలను ప్రత్యేక వర్గంగా జట్టు కట్టించింది. అలాగే ఏక్ నాథ్ షిండే నాయకత్వంలోని ఎన్ సీపీలోకి ఉద్ధవ్ థాక్రే నాయకత్వంలోని ఎన్సీపీకి చెందిన ఆరుగురు ఎంపీలను చీల్చి మరింతగా ఎన్ డీయే బలాన్ని పెంచుకుంది. ఇక ఇండియా కూటమికి దూరం అయిన డీఎంకేని కూడా పరోక్షంగా దువ్వే ప్రయత్నం చేసింది. ఇంకా వీలైతే మరిన్ని పార్టీలను కలుపుకుని డీలిమిటేషన్ బిల్లుకి సరిపడా 362 సభ్యుల మద్దతు దక్కించుకోవాలని బీజేపీ తన వంతు తీవ్రంగానే కసరత్తుని చేస్తూ వచ్చింది. ఇక వర్షాకాల సమావేశాలలోనే డీలిమిటేషన్ బిల్లుకు ఆమోద ముద్ర వేయించుకోవాలని బీజేపీ వేసిన రాజకీయ వ్యూహానికి అంతే తెలివిగా ఇండియా కూటమి చెక్ పెట్టేసింది. ఒక్క రోజు కూడా వర్షాకాల సమావేశాలు జరగకుండా కాంగ్రెస్ ఆటంకపరుస్తూ వచ్చింది. బయట జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిరసనలు అట్టుడికి పార్లమెంట్ ని స్థంభింపచేశాయి. ఈ క్రమంలో రాజకీయ అలజడిలో వర్షాకాల సమావేశాలు మొత్తం కరిగిపోయాయి. అయినా సరే డీలిమిటేషన్ ఆశలు అయితే బీజేపీలో ఇంకా సజీవంగా ఉన్నాయి. దానికి ఉదాహరణగా పార్లమెంట్ ని ప్రోరోగ్ చేయకపోవడం. ఎపుడైనా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి డీలిమిటేషన్ కి గ్రీన్ సిగ్నల్ తెచ్చుకోవాలని చూస్తున్న క్రమంలో ఇపుడు ఉరమని ఉరుములా మెరవని మెరుపులా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఇష్యూ తెర మీదకు వచ్చింది. దీంతో దేశంలో విపక్షాలు అన్నీ మళ్ళీ ఆందోళన బాట పట్టాయి. అయితే విపక్షాల రాజకీయం ఎపుడూ ఇలాగే ఉంటుంది అని అనుకోవచ్చు. కానీ వైసీపీ బీజేడీ లాంటి తటస్థ పార్టీలు కూడా తమ ఫేస్ ని టర్నింగ్ ఇచ్చుకుంటున్నాయి. ఏప్రిల్ లో డీలిమిటేషన్ బిల్లుకు లోక్ సభలో వైసీపీకి చెందిన నలుగురు ఎంపీలు మద్దతు ఇచ్చారు. అందువల్లనే 298 ఓట్లు పడ్డాయి. ఇపుడు వైసీపీ కూడా ఈసీ తీరు మీద మండిపడుతోంది. ఏపీలో తమకు 2024 ఎన్నికల్లో అన్యాయం జరిగింది అని ఆ పార్టీ నేతలు అంటున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ డీలిమిటేషన్ బిల్లిని ఈసారి సభకు తెచ్చినా వైసీపీ వంటి పార్టీల మద్దతు ఉంటుందా అన్నది ఇపుడు చర్చగా ఉంది. అంతే కాదు ఇతర పార్టీలు కూడా పునరాలోచనలో పడుతున్నాయని అంటున్నారు. డీఎంకే అయితే డీలిమిటేషన్ బిల్లుకి వ్యతిరేకమే అంటోంది. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు లోక్ సభ ఎంపీ సీట్లను పెంచుకునే డీలిమిటేషన్ బిల్లు కోల్డ్ స్టోరేజ్ కేనా అన్న చర్చ అయితే సాగుతోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# మటన్, చికెన్ దుకాణాల్లో విస్తృత తనిఖీలు

**- అపరిశుభ్రత, నిబంధనల ఉల్లంఘనపై చర్యలు**





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్త ప్రభ ప్రతినిధి )**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ నిర్మల గ్లోరీ సూచనలతో నగర పరిధిలోని కృష్ణలంక, రామలింగేశ్వర నగర్,పటమట ప్రాంతాల్లో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ హరీష్ ఆధ్వర్యంలో మటన్, చికెన్ దుకాణాలపై శుక్రవారం ఉదయం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 23 దుకాణాలను పరిశీలించగా, ఒక దుకాణంలో కబేళా ముద్ర లేని 8 కిలోల మాంసాన్ని గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో పాటు, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి సదరు దుకాణాన్ని సీజ్ చేశారు. పటమటలోని శ్రీ సాయి రైతు చికెన్ సెంటర్లో ఫ్రిజ్లో నిల్వ ఉంచిన 28 కిలోల చికెన్ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి సదరు చికెన్ సెంటర్ యజమానికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. మిగిలిన దుకాణాల యజమానులకు కబేళాలో వధించిన జంతువుల మాంసాన్ని మాత్రమే విక్రయించాలని, దుకాణాల్లో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా మాంసం విక్రయదారులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గర్భిణులు, ఆరోగ్య సిబ్బందికి భోజనం, పండ్ల పంపిణీ

### సేవే మాధవ సేవ.. సత్యసాయి సేవాసమితి



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 9(వార్తాప్రభ)** హనుమాన్ జంక్షన్ ఇందిరానగర్లోని భగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం బాపులపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నారాయణ సేవ నిర్వహించారు. సమితి కన్వీనర్ బెక్కం వెంకటేశ్వరరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణులు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది మొత్తం 80 మందికి భోజనంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి కృష్ణ, నందూరి వేణుగోపాల్, మహిళా సమన్వయకర్త గొర్రెల భవాని, నారాయణ సేవ ఇన్ఛార్జి బెక్కం శ్రీలక్ష్మి, మూల్పూరి జ్ఞాన ప్రసూనాంబ, తోట సుజాత, సీహెచ్ లక్ష్మి, ఎన్. విజయ ఉమారాణి, రాజీ, నాగేశ్వరమ్మ, జగదీశ్వరి, రాధారాణి, సాయి గౌతమి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి







**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్త ప్రభ ప్రతినిధి)** పర్యావరణ పరిరక్షణ , పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా గాంధీ హిల్ కొండపై ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్, రోస్ సొసైటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం 20 వేలసీడ్ బాల్స్( విత్తన బంతులు) చల్లారు.ముఖ్య అతిధులుగా పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ , రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షురాలు కాట్రగడ్డ లక్ష్మీ తులసి, మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి , టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి దర్శిత్ తదితరులు పాల్గొని స్వచ్ఛంద సంస్థలు, పాఠశాల విద్యార్థులతో కలిసి విత్తన బంతులు చల్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. సీడ్ బాల్స్ ద్వారా ఖాళీ ప్రదేశాల్లో సహజ సిద్ధంగా మొక్కలు పెరిగేలా చేయవచ్చని , పచ్చదనాన్ని పెంచడానికి ఇది సులభమైన మార్గమన్నారురాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించినట్లు కాట్రగడ్డ లక్ష్మీ తులసి చెప్పారు. ఆసక్తి ఉన్నవారికి విత్తనబంతులను ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ యజ్ఞంలో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమిష్టిగా పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు.. ఈ కార్యక్రమంలో రోజ్ సొసైటీ మరియు విజయవాడ ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ మెంబర్స్ విశాల, స్వామి, కళ్యాణ్ లక్ష్మి, కమల విశ్వనాధ్, ప్రమీళ, ఘంటసాల లక్ష్మి, సీతామహాలక్ష్మి, అఖిలాండేశ్వరి, ఎ ఎస్ ఆర్ స్వామి,మోహన్ రావు, భద్రత -బాధ్యత ఫౌండర్ ఎస్ శ్రీనివాస్ , స్వర్ణ భారతి స్కూల్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్

**ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ,పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్త ప్రభ ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఇబ్బందులను తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ప్రజాదర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తోందని విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్ , విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ మల్లికార్జునపేటలోని పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ , పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలను, స్థానిక సమస్యలను, ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తెలిపిన సమస్యలను నాయకులు శ్రద్ధగా విని, వారి నుంచి అర్జీలను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునే దిశగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని భరోసా ఇచ్చారు.

**ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి** ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటికి పరిష్కారం చూపడం ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, వారి సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చేలా ప్రజాదర్బార్ కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి, సమస్య తీవ్రతను బట్టి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిబంధనల ప్రకారం పరిష్కారం లభించేలా కృషి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, వాటి పరిష్కారం కోసం అందుబాటులో ఉండే నాయకత్వాన్ని సంప్రదించాలని సూచించారు.

**ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం** తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషిచేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడమే తమ ప్రధాన కర్తవ్యమని తెలిపారు. ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం లభిస్తోందని, ప్రజలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ , పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్ , చందన సురేష్ ,యేదు పాటి రామయ్య , మాజీ నగర కార్పొరేషన్ చైర్మెన్ సాదరబోయిన ఏడుకొండలు , పేరం సత్యనారాయణ , అమర మురళి , తుపాకుల రమణమ్మ , బోస్ బాబు ,మల్లేశ్వరి , కామాక్షి , గోలి శ్రీను , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం ఇళ్ళు లబ్దిదారులకు వెంటనేకేటాయించాలి ...జి.కోటేశ్వరరావు డిమాండ్





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్త ప్రభ ప్రతినిధి)**విద్యాధరపురం కబేళా సెంటర్ వద్ద కోట్ల రూపాయలు వెచ్చించి దశాబ్ద కాలం క్రితం నిర్మించిన జె.ఎన్.ఎన్.యు.ఎం ఇళ్లను లబ్దిదారులకు వెంటనే కేటాయించాలి అని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం స్థానిక సిపిఐ బృందం స్థానిక కబేళా సెంటర్లోని జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో కబేళా సెంటర్ నుండి సితార సెంటర్ వరకు, అలాగే నైనవారం రైల్వేగేటు పరిసర ప్రాంతాల రోడ్డు విస్తరణ సమయంలో అక్కడ నివాసితున్న నిర్వాసితులకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అప్పటి సిపిఐ కార్పొరేటర్ గా నేను ఉన్న సందర్భములో ఈ ప్రాంతంలో తాత్కాలిక ఇళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని. తదనంతరం వారికి సిపిఐగా నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా జక్కంపూడి కాలనిలో శాశ్వత నివాసాలు కేటాయించి తరలించడం జరిగిందని అన్నారు. నగరపాలక సంస్థ నగరంలోని ఇళ్ళు లేని నిరుపేదలకు శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసే ఉద్దేశంతో జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం నిధులతో ఈ ప్రాంతములో ప్రతి బిల్డింగ్ లో 32 ఇళ్ళు ఉండే విధముగా 12 బిల్డింగ్ లతో దాదాపు 384 ఇళ్ల నిర్మాణం చేయడం జరిగింది. ఈ నిర్మాణాలు పూర్తి జరిగి దాదాపు 10 సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా చిత్తశుద్ధి లోపంతో నేటికీ వాటిని పూర్తి స్థాయిలో లబ్దిదారులకు కేటాయించడం జరగలేదు. 384 ఇళ్లకు గాను కేవలం 11 ఇళ్లను మాత్రమే లబ్దిదారులకు కేటాయిచడం. 4 ఇళ్లను నగరపాలక సంస్థ శానిటరీ కార్యాలయాలు, కొన్ని సచివాలయాలుగా వినియోగిస్తున్నారు తప్ప దాదాపు 370 ఇళ్ళు నిరుపయాయోగంగా ఉంటూ శిధిలావస్థకు చేరి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన పరిస్థితి నెలకొన్నది అని అన్నారు. ఆనాటి కమ్యూనిస్టులు నగరపాలక సంస్థలో అధికార పక్షంగా ఉన్న సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఎంతో మంచి ఉద్దేశంతో జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం నిధులను కేటాయించి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన అధికారుల నిర్లక్ష్యంతో నేటి నగరంలో పూర్తి స్థాయిలో ఇళ్ళు లేని నిరుపేదలను గుర్తించే ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తిచేయకుండా లబ్దిదారులకు ఇళ్ళ కేటాయింపులు జరగకపోవడం పట్ల అయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికైన నగరపాలక సంస్థ అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చేసి లబ్దిదారులకు ఇళ్ళు కేటాయించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యురాలు పంచదార్ల దుర్గంబ, స్థానిక డివిజన్ల కార్యదర్శులు కంచర్ల నాగేశ్వరరావు, టి.పూర్ణయ్య,సహాయ కార్యదర్శిలు యెర్రసాని జోసఫ్ అంజూరి సూరిబాబు,డివిజన్ల నాయకులు నడకుదటి వెంకటేశ్వరరావు,కోటా రాంబాబు,భగవాన్, పడాల తవుడమ్మ, నాగేశ్వరరావు, నక్కానాగేశ్వరరావు,రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వీధి విక్రయదారులు ప్రజలకు అసౌకర్యం కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలి





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఉదయం అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డా. డి. చంద్రశేఖర్ అధ్యక్షతన నగర లోని వీధి విక్రయదారుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ డా. డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ నగరంలోని వివిధ ప్రాంతాల్లో గుర్తించిన వెండింగ్ జోన్లకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం లభించిందని తెలిపారు. అదేవిధంగా, ఆయా వెండింగ్ జోన్లకు సంబంధించి పురపాలక శాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి, అమలు చేయాల్సిన మార్గదర్శకాలను కూడా సూచించిందని పేర్కొన్నారు. నగర పరిధిలో వీధి విక్రయదారులు పాటించాల్సిన నిబంధనలు, చేపట్టాల్సిన చర్యలను కమిటీ సభ్యులకు వివరించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వీధి విక్రయదారుల కమిటీ సభ్యులు రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పింక్ టాయిలెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ వై.బి.ఆర్. చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు డి. మురళీ గౌడ్, వై. మోహనబాబు, సీడీవోలు జగదీశ్వరి, ఉమామహేశ్వరి, శ్రీకాంత్, టెక్నికల్ ఎక్స్పర్ట్ డి. శేఖర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తిపీఠంలో 11 నుంచి 20 వరకు దసరా మహోత్సవాలు

**శక్తిపీఠం పీఠాధిపతి శ్రీకరుణానందనాథ స్వామి**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 : (వార్త ప్రభ ప్రతినిధి)** శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తిపీఠంలో ఈ నెల 11వ తేదీ నుంచి 20 తేదీ వరకు దసరా శరన్నవరాత్రి మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుణానందనాథ స్వామి (కరుణ స్వామి) చెప్పారు. శుక్రవారం పాల ఫ్యాక్టరీ సమీపంలోని సివిఆర్ ఫ్లైఓవర్ వద్ద ఉన్న శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తిపీఠంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 11వ తేదీన అమ్మవారిని శ్రీశైల పుత్రి దేవి అలంకారంతో, 12వ తేదీన శ్రీ బ్రహ్మచారిణి దేవి అలంకారంతో, 13వ తేదీన శ్రీ చంద్రఘంట దేవి అలంకారంతో, 14వ తేదీన శ్రీ కుష్మాండ దేవి అలంకారంతో, 15వ తేదీన శ్రీ స్కందమాత దేవి అలంకారంతో, 16వ తేదీన శ్రీ కాత్యాయని దేవి అలంకారంతో అమ్మవారి భక్తులకు దర్శనమిస్తారని చెప్పారు. అలాగే 17వ తేదీన శ్రీ కాళరాత్రి దేవి అలంకారం, 18వ తేదీన శ్రీ మహాగౌరీ దేవి అలంకారం, 19వ తేదీన శ్రీ సర్వసిద్ధి దేవి అలంకారం, 20వ తారీఖున విజయదశమి సందర్భంగా శ్రీ మహామారి కరుమారి దేవి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని వివరించారు. 20వ తేదీ సాయంత్రం అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు జరుగుతుందని, అలాగే శమీ పూజోత్సవాన్ని నిర్వహిస్తామని చెప్పారు. గత 16 సంవత్సరాల క్రితం శక్తిపీఠంలో అమ్మవారు స్వయంభూగా వెలిశారని, ఆనాటి నుండి ప్రతి ఏటా శక్తి పీఠంలో అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. సమావేశంలో పీఠం ట్రస్ట్ సెక్రటరీ జ్ఞానేశ్వర్, ఆహ్వాన కమిటీ కార్యదర్శి కొరగంజి హేమంత్ కుమార్, మాతృమండలి అధ్యక్షురాలు బాలా త్రిపుర సుందరి తదితరులు పాల్గొన్నారు.

# చిట్టినగర్ మహాలక్ష్మి ఆలయంలో 11 నుంచి శరన్నవరాత్రులు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్త ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని చిట్టినగర్లోని శ్రీ నగరాల సీతారామస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానంలో ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు పోతిన బేసి కంఠేశ్వరుడు తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఉత్సవాల వివరాలను వెల్లడించారు. పది రోజులపాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 11న శ్రీ మహాలక్ష్మీదేవి, 12న శ్రీ బాల త్రిపుర సుందరీదేవి, 13న శ్రీ గాయత్రీదేవి, 14న శ్రీ అన్నపూర్ణాదేవి, 15న శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి, 16న శ్రీ సరస్వతీదేవి, 17న శ్రీ సంతోషీమాత, 18న శ్రీ దుర్గాదేవి, 19న శ్రీ మహిషాసురమర్దిని, 20న శ్రీ రాజరాజేశ్వరీదేవి అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ సామూహిక కుంకుమార్చనలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రతిరోజూ సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని కళావేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 23న దేవస్థానం ప్రాంగణంలో భక్తులకు అన్న వితరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు రాయన ఆదిబాబు, కార్యదర్శి తొత్తిడి భరత్కుమార్, కోశాధికారి బెవర సాయి సుధాకర్, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన డివైఇఓ

### టీచర్లకు సలహాలు, సూచనలు..



**పెనుగంచిప్రోలు - అక్టోబర్ 9( వార్త ప్రభ )** పదవ తరగతి పరీక్షల్లో ఉన్నత ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు ఐక్యంగా కృషి చేయాలని నందిగామ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఉప్పులూరి గురునాథం అన్నారు. శుక్రవారం పెనుగంచిప్రోలు స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన డివైఇఓ ఉపాధ్యాయ సిబ్బందికి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. హెచ్ఎం నక్కా బాబురావుతో కలిసి విద్యార్థులకు తిథి భోజనం వడ్డించిన డివైఇఓ పిల్లలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో కూడా పాల్గొన్నారు. గత సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించిన సిబ్బందిని, పిల్లలు హాజరు కోసం కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు వేగినేటి వెంకటరమణ ని ప్రత్యేకంగా అభినందించారు. పదవ తరగతి విద్యార్థులకు విద్యాశాఖ ప్రత్యేకంగా రూపొందించిన స్ఫూర్తి మెటీరియల్ ఆయన చేతి మీదుగా పదవ తరగతి పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేగినేటి వెంకటరమణ, ముక్కా సత్యనారాయణ, జి వెంకటేశ్వరరావు, జి శ్రీనివాస్, సైరాబాను, శ్రీదేవి, పద్మ, ప్రమీల,ఉష , స్వర్ణలత, వాణి, సంతోషభారతి, స్వాతి శిల్ప, త్రివేణి , కమల , గ్రేసీ, సునీత తదితరులు పాల్గొన్నారు...

# సహనమే ఆభరణము

సమస్యలు సహజమే
దాటితే విజయమే
ఇక జీవితమవుతుంది
అత్యంత అద్భుతమే
బహు గొప్పది సహనము
కల్గియున్న లాభము
నెమ్మదిని పంచేసి
చేకూర్చును క్షేమము
ఓర్పులేని బ్రతుకులు
అభివృద్ధికి దూరము
కల్లోలం మనసులు
ఉండదోయి శాంతము
ఉండాలోయ్! తాలిమి
అదే కదా మేలిమి
దానితో ఉపయోగము
చేస్తుంది ఉపకారము



సహనమే ఆభరణము
చూడ కంఠ హారము
తెస్తుంది గౌరవము
ధరించుము నిత్యము

**-గద్వాల సోమన్న,**

ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# తిరుపతిలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అఖిల భారత యాదవ మహా సంఘం ఘన సత్కారం



**తిరుపతి: అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తన జన్మదినోత్సవం సందర్భంగా శ్రీవారి దర్శనార్థం తిరుపతికి విచ్చేసిన హైదరాబాద్‌లోని సనత్‌నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అఖిల భారత యాదవ మహా సంఘం చిత్తూరు జిల్లా నాయకులు, మహిళా నాయకులు, యువత సభ్యులు ఆత్మీయంగా కలుసుకుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి తమ అభిమానాన్ని, గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా "జై తలసాని శ్రీనివాస్ యాదవ్.. జై యాదవ్" అంటూ నినాదాలు చేస్తూ తమ ఐక్యతను, ఆత్మీయతను చాటుకున్నారు. యాదవ సామాజిక వర్గ అభివృద్ధి, ఐక్యత, యువత ప్రగతి వంటి అంశాలపై సంఘం నాయకులు తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహా సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు పి. నవీన్ యాదవ్, రాయలసీమ జోన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాయత్రి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలముంతల సుబ్బు యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆవుల గోపి యాదవ్, మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు కుమారి యాదవ్, ప్రధాన కార్యదర్శి ప్రతిభ యాదవ్, గౌరవ సలహాదారు డాక్టర్ డి. కోదండన్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ యాదవ్, వాసు యాదవ్, కృష్ణమూర్తి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ యాదవ్, కార్యదర్శి గౌతమ్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు అశోక్ యాదవ్, దేవేంద్ర యాదవ్, కమిటీ సభ్యులు గురప్ప యాదవ్, రవి యాదవ్, వరద రాజులు యాదవ్, మోహన్ యాదవ్, చంద్రబాబు యాదవ్, కుట్టి యాదవ్, సోషల్ జస్టిస్ కోఆర్డినేటర్ రాజా రమేష్ యాదవ్ పాల్గొన్నారు. జిల్లా యువత ఉపాధ్యక్షులు డిల్లి యాదవ్, శ్రీధర్ యాదవ్, యువత ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రవణ్ కుమార్ యాదవ్, కర్వేటినగరం మండల అధ్యక్షులు ధనశేఖర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు బాలాజీ యాదవ్, జాయింట్ సెక్రటరీ గురుమూర్తి యాదవ్, నగరి మున్సిపాలిటీ అధ్యక్షులు నరేష్ యాదవ్, నగరి రూరల్ మండల అధ్యక్షులు బాబు యాదవ్, జీడీ నెల్లూరు మండల కార్యదర్శి ప్రదీప్ యాదవ్, యాదమూరు మండల నాయకులు జీవ యాదవ్, మునిరత్నం యాదవ్, యువత ప్రతినిధులు సూర్య యాదవ్, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు యాదవుల ఐక్యతే తమ బలమని, ఐకమత్యంతో ముందుకు సాగుతూ సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. సంఘంలో ప్రతి ఒక్కరూ నాయకులుగా, సేవకులుగా బాధ్యతతో పనిచేస్తూ యాదవ సమాజ ప్రగతికి పాటుపడాలని పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం



**తిరుపతి: అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గంగాధర నెల్లూరు మండలం సర్విరెడ్డిపల్లిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం. థామస్ ప్రారంభించారు. పి-4 మార్గదర్శి, వి.ఎం. కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధి ప్రసన్న కుమార్ ఆర్థిక సహకారంతో ఈ వాటర్ ప్లాంట్‌ను నిర్మించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసరమని, విద్యాసంస్థల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యానికి, విద్యాభివృద్ధికి దోహదపడవచ్చని పలువురు అభిప్రాయపడ్డారు. గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించడంలో దాతలు, సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తులు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రసన్న కుమార్ అందించిన ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వాటర్ ప్లాంట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ప్రభావతి, వైస్ ప్రిన్సిపల్ దమయంతి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ్ రావు సౌజన్యం తో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**పెనుగంచిప్రోలు - అక్టోబర్ 9( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు కే వి ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ్ రావు సౌజన్యంతో రూపొందింపబడిన ఎన్ఎంఎంఎస్ పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని కే జలజ, పాఠశాల ఉపాధ్యాయులు దైద దానయ్య , జామా మోహన్ రావు , పసుపులేటి వెంకటేశ్వరరావు ,ఎల్ అనూష మండల అధ్యక్షులు నందం భారతి, ప్రధాన కార్యదర్శి చాగర్ల రామారావు, జిల్లా కార్యదర్శి షేక్ ప్రైమర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి షేక్ ప్రైమర్ మాట్లాడుతూ జాతీయ మీన్స్ అండ్ మెరిట్ పారితో పరీక్షలకు హాజరఘు విద్యార్థులకు ఈ మెటీరియల్ ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు..

## టెట్‌కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

**- ఎన్‌సీటీఈ చైర్మన్‌కు నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ వినతి**

**విజయవాడ, అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**టెట్ అమలుకు ముందే నియామకమైన ఉపాధ్యాయుల సర్వీసు ప్రయోజనాలను పరిరక్షించాలని, టెట్ పేపర్--2 పరీక్ష విధానాన్ని హేతుబద్ధీకరించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ (ఎన్.టి. ఏ.) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు సంఘం తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు శుక్రవారం న్యూఢిల్లీలో జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్ సి టి ఈ) చైర్మన్‌కు రెండు వేర్వేరు వినతిపత్రాలను, వాటికి సంబంధించిన తులనాత్మక అధ్యయన పత్రాలను సమర్పించారు.

**సంఘం ప్రధానంగా చేసిన విజ్ఞప్తులు:** 1. టెట్‌కు ముందు నియామకాలు: అప్పటి ఎన్‌సీటీఈ అర్హతలు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం డీఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయుల ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని చట్టపరంగా సాధ్యమైన ఉపశమన చర్యలు చేపట్టాలి.
2. డీఎస్సీ-టెట్ తులనాత్మక అధ్యయనం: గత డీఎస్సీ పరీక్షల్లో సబ్జెక్టు పరిజ్ఞానం, బోధనా పద్ధతులు, విద్యా మనోవిజ్ఞానం తదితర అంశాలను పరీక్షించినందున, డీఎస్సీ--టెట్ మధ్య ఉన్న సారూప్యతలను నిపుణుల కమిటీతో అధ్యయనం చేయించాలి.
3. సర్వీసు, పదోన్నతుల పరిరక్షణ: సుప్రీంకోర్టు తీర్పుల పరిధిలో సీనియర్ ఉపాధ్యాయుల సర్వీసు కొనసాగింపు, పదోన్నతులు, ఇతర ప్రయోజనాలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి.
4. టెట్ పేపర్-2 హేతుబద్ధీకరణ: గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం ఉపాధ్యాయులకు వారి బోధనా సబ్జెక్టుల ఆధారంగా ప్రత్యేక మూల్యాంకన విధానాన్ని పరిశీలించాలి. ఉపాధ్యాయుల విద్యా ప్రమాణాలను తగ్గించకుండా, వారి అనుభవం, గత నియామక పరీక్షల్లో సాధించిన అర్హతలు, బోధనా నైపుణ్యాలను పరిగణనలోకి తీసుకుని న్యాయబద్ధమైన నిర్ణయాలు తీసుకోవాలని సంఘం కోరింది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉపాధ్యాయులకు సంబంధించిన ఈ అంశాలపై ఎన్‌సీటీఈ సమగ్ర అధ్యయనం నిర్వహించి, ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదింపులు జరిపి, తగిన విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

## దసరా నవరాత్రులు సందర్భంగా "బతుకమ్మ వేడుకలు "



**పెనుగంచిప్రోలు - అక్టోబర్ 9( వార్త ప్రభ )** శ్రీశ్రీశ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారిమన గుడిలో 11/10/2026 ఆదివారం నుంచి 20/10/2026 మంగళవారం వరకు దసరా నవరాత్రుల సందర్భంగా **"బతుకమ్మవేడుకలు'** '10/10/2026 శనివారం సాయంత్రం 6 గంటల నుండి " ఎంగిలి పూల బతుకమ్మ "తో మొదలై 18/10/2026 ఆదివారం" సద్దుల బతుకమ్మ "తో ముగుస్తాయి. కావున ఈ బతుకమ్మ వేడుకల్లో మహిళలందరూ విరివిగా పాల్గొని జయప్రదం చేయగలరని కోరుతున్నామనీ దేవాలయ మహిళా కమిటీ మరియు వంశ పార్యశీపరశీగా ఎశీపికయిన ఆలయ చైర్మన్ కొమరగిరి రఘు రామారావు తెలిపారు..అలాగే ప్రతి రోజూ సాయంత్రం 6 గంటలకల్లా బతుకమ్మ వేడుకలు లోపాల్గొనగలరు

## ఎస్వీ వైద్య కళాశాలలో ముగిసిన మూడు రోజుల నిరంతర వైద్య విద్య కార్యక్రమం



**తిరుపతి, అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుపతిలోని ఎస్వీ వైద్య కళాశాలలో వైద్య అధ్యాపకుల కోసం గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న నిరంతర వైద్య విద్య కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది వైద్య అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవి ప్రభు మాట్లాడుతూ, వైద్యరంగంలో, వైద్య విద్యలో వస్తున్న నూతన మార్పులు, ఆధునిక విధానాలపై అధ్యాపకులు ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందించడంతోపాటు, వారిని సమర్థవంతమైన వైద్యులుగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. నిరంతర వైద్య విద్య కార్యక్రమ అధికారి డాక్టర్ ఏఎస్ కిరీటి మాట్లాడుతూ, ఆధునిక వైద్య పద్ధతులు, వైద్య బోధనలో నూతన విధానాలపై అవగాహన పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. జాతీయ వైద్య కమిషన్, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ పర్యవేక్షణకు సీనియర్ అధికారి డాక్టర్ శ్రీహరి రావును నియమించినట్లు వివరించారు. వైద్య విద్యలో నాణ్యతను పెంపొందించడంతోపాటు, పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య అధ్యాపకులు, వైద్యులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని డాక్టర్ కిరీటి పేర్కొన్నారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాల ద్వారా పొందిన పరిజ్ఞానం విద్యార్థులకు మెరుగైన బోధన అందించడానికి, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమంలో ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీల, ఎస్వీ వైద్య కళాశాల ఉప ప్రిన్సిపాళ్లు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.ఎస్.ఎన్. మూర్తి, డాక్టర్ రోజా రమణి, డాక్టర్ ఇంద్రాణి, వివిధ విభాగాల అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్య విద్య విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రాజెక్ట్ బల పోషణ' కింద టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్త ప్రభ ప్రతినిధి)**సామాజిక సేవ మరియు ప్రజారోగ్య పట్ల తమకున్న నిబద్ధతను చాటుకుంటూ, రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ శుక్రవారం కొత్తపేట లోని షేక్ రాజా హాస్పిటల్ లో టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లను విజయవంతంగా పంపిణీ చేసింది. భారత ప్రభుత్వ చొరవైన 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' కు మద్దతుగా క్లబ్ చేపట్టిన "ప్రాజెక్ట్ బల పోషణ" లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. టీబీ రోగులు త్వరగా కోలుకోవడంలో సరైన పౌష్టికాహారం ఎంత ముఖ్యమో గుర్తించిన రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ, వారికి నిరంతర మద్దతును ప్రకటించింది. ఇందులో భాగంగా, షేక్ రాజా హాస్పిటల్ లోని రోగులకు జూన్ 2027 వరకు ప్రతి నెలా ఈ పౌష్టికాహార కిట్లను ఉచితంగా అందిస్తామని క్లబ్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. షేక్ రాజా హాస్పిటల్ డాక్టర్ గౌస్ భాషా, డాక్టర్ మోహన్, టీబీ విభాగశీ సిబ్బంది సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైసర్ ఫ్రాన్సిస్, సీనియర్ ట్రీట్మెంట్ ల్యాబ్ సూపర్వైసర్ జోసెఫ్ తంబీ, టీబీ హెల్త్ విజిటర్ లలిత కుమారి మరియు రమీజ ఈ పంపిణీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ నాయకత్వ బృందం విజయవంతంగా నిర్వహించింది. ఇందులో వీరు పాల్గొన్నారు:రోటేరియన్ రవి ప్రకాష్ సోమయాజుల (ప్రెసిడెంట్), రోటేరియన్ రామ కృష్ణ ఉప్పలపాటి (సెక్రటరీ), రోటేరియన్ భాను ప్రకాష్ గుగ్గిలం (ట్రెజరర్). సమాజంలోని పేద వర్గాలకు అండగా నిలుస్తూ, ప్రజారోగ్య రంగానికి తమ వంతు సహాయం అందించేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు తెలిపారు.

## .అల్తాఫ్ బాబా కు విజయవాడ ఉత్సవ్ సీజన్- 2 ఆహ్వానం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):**విజయవాడ లో దసరా ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ సీజన్- 2 ఆహ్వానాన్ని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని) శుక్రవారం సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా కు అందజేశారు. ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరవ్వాలని కోరారు. ఈ సందర్భంగా అల్తాఫ్ బాబా మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్ర పండగలు నిర్వహించిన ఉత్సవాలు, ఈ సంవత్సరం రాష్ట్రపతి హాజరు కావడం, దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమంత్రిలను ఆహ్వానించి దేశ పండగగా చేయటం అభినందనీయమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గెలుపొందిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి దిశా నిర్దేశం చేస్తూ దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి అన్నారు. ఉప ముఖ్యమంత్రి ముఖ్యమంత్రికి సహకారం అందిస్తూ ముందుకు సాగుతున్నారు అన్నారు. పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) విజయవాడ ప్రతిష్ట పెరిగేలా ఉత్సవాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఉత్సవాలు విజయవాడలో జరగటం, ఇక్కడ స్థానికంగా ఉన్నవారు గర్వపడేలా విజయవంతంగా ఉత్సవాలు జరగాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు టీడీపీ కట్టుబడి ఉంది

**- పార్టీ పరంగా బీసీలకు న్యాయం చేస్తాం: గొల్ల నరసింహ యాదవ్**




**తిరుపతి: అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, న్యాయపరమైన అడ్డంకుల నేపథ్యంలో పార్టీ పరంగా బీసీలకు న్యాయం చేస్తామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్లు 105, 1065 జారీ చేసిందని తెలిపారు. అయితే, వైసీపీ నేతలు కోర్టును ఆశ్రయించడంతో రిజర్వేషన్ల అమలుకు ఆటంకాలు ఏర్పడ్డాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూనే, బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెంపునకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. బీసీల హక్కుల పరిరక్షణకు, వారి అభ్యున్నతికి పార్టీ పరంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని విమర్శించారు. 1987లో ఎన్టీ రామారావు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తొలిసారిగా 20 శాతం రిజర్వేషన్లు కల్పించగా, 1995లో చంద్రబాబు నాయుడు వాటిని 34 శాతానికి పెంచారని గుర్తుచేశారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలై ఉంటే సుమారు 16,800 మంది బీసీలు వివిధ స్థానిక సంస్థల్లో నాయకులుగా ఎదిగే అవకాశం ఉండేదని అన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మేయర్లు, జిల్లా పరిషత్ చైర్మన్లుగా బీసీలకు మరిన్ని అవకాశాలు లభించేవని పేర్కొన్నారు. బీసీల రాజకీయ అభ్యున్నతికి అడ్డంకులు సృష్టిస్తున్నారని వైసీపీపై ఆరోపణలు చేసిన నరసింహ యాదవ్, బీసీల హక్కుల కోసం టీడీపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రవిశంకర యాదవ్, కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.వి.ఎం. శ్రీధర్, చికెన్ కార్పొరేషన్ డైరెక్టర్ కరాటి చంద్ర, ఆముదాల తులసీదాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మొబైల్ కోర్టులో జరిమానాలి




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యం, ప్రజారోగ్య పరిరక్షణకు విఘాతం కలిగించే చర్యలపై కఠిన చర్యలు కొనసాగిస్తోంది. ప్రజారోగ్య విభాగం అధికారులు శుక్రవారం సర్కిల్-3 కార్యాలయం, పటమట లో మొబైల్ కోర్టు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య విభాగం అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి, రహదారులపై చెత్తాచెదారం వేయడం, రోడ్లపై పశువులు మరియు పెంపుడు కుక్కలను విచ్చలవిడిగా వదిలేయడం, కాలువల్లో వ్యర్థాలు వేయడం ద్వారా మురుగునీటి పారుదలకు ఆటంకం కలిగించడం, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిని గుర్తించారు. ఈ ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం 14 కేసులు నమోదు చేసి నిందితులను మొబైల్ కోర్టులో జడ్జి కె. నరేంద్ర రెడ్డి ఎదుట హాజరుపరిచారు. కేసులను విచారించిన జడ్జి నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించగా, మొత్తం రూ. 3,810/-జరిమానా వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. రహదారులు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, నిబంధనలను పాటించి నగర పరిశుభ్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భవిష్యత్తులో కూడా మొబైల్ కోర్టుల ద్వారా కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాల నాయక్, శానిటరీ సూపర్వైజర్స్ రమేష్ బాబు, శ్రీనివాస్ మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు కార్యక్రమంలో పాల్గొన్నా రు.

## సీనియర్ పాత్రికేయులు నాగేశ్వరరావు కు రామినేని రాజాపరామర్శ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):**సీనియర్ పాత్రికేయులు మన్నె నాగేశ్వరరావును తెలుగుదేశం పార్టీ ఇబ్రహీంపట్నం మండల ప్రజా అధ్యక్షులు రామినేని రాజా శుక్రవారం పరామర్శించారు. ఇటీవల నాగేశ్వరరావు కంటి ఆపరేషన్ చేయించుకున్నారు. సమాచారం విషయం తెలుసుకున్న రామినేని రాజా, ఆయన గృహానికి వెళ్లి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. నాగేశ్వరరావు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. పార్టీ నాయకులు మోహన్ తో కలిసి పరామర్శించారు.

## పెడన లో సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**పెడన అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెడన పట్టణంలోని 4వ వార్డులో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న మదర్సా కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం పట్టణంలో రూ.23 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 24 నూతన సెంట్రల్ లైటింగ్ పోల్స్‌ను కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి తో కలిసి పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం రాత్రివేళల్లో రహదారులపై తగినంత వెలుతురు ఉండేలా చూడటం ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యాలను అందించడం లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పెడన పట్టణంలో రైల్వే గేట్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు పెద్ద మసీదు నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఏర్పాటు చేసిన ఈ 24 నూతన సెంట్రల్ లైటింగ్ పోల్స్‌తో ప్రధాన రహదారుల్లో వెలుతురు సమస్యలు తగ్గనున్నాయి. రాత్రివేళల్లో ప్రయాణించే ప్రజలకు, వాహనదారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో రహదారి భద్రతను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన రవాణా వాతావరణాన్ని కల్పించేందుకు ఈ లైటింగ్ వ్యవస్థ దోహదపడనుంది. అదేవిధంగా 4వ వార్డులో మదర్సా కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు మరింత మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రజల అవసరాలను గుర్తించి పట్టణ అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపడుతూ పెడనను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొడ్డు వేణుగోపాలరావు యక్కల శ్యామలయ్య వాహబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోతురాజు ఏసుదాసు కుటుంబాన్ని పరామర్శించిన గిడుగు రుద్రరాజు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతురాజు ఏసుదాసు రెండు రోజుల క్రితం మరణించారు.కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఏసుదాసు కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు.ఏసుదాసు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.దాసు మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పార్టీకి ఏసుదాసు అందించిన సేవలను, వ్యక్తిగతంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులు ధనేకుల మురళీమోహన్ రావు, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి మేడా సురేష్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్ వేముల శ్రీనివాస్, పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వెలిశెల సుబ్రహ్మణ్యం, ఏపీసీసీ మాజీ అధికార ప్రతినిధి రాణిమేకల సతీష్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, కృష్ణా జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిర్రావూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య

**బాచుపల్లిలో విషాదం,**
**గాంధీ ఆసుపత్రికి మృతదేహం తరలింపు**



**బాచుపల్లి, అక్టోబర్ 9, (వార్తాప్రభ)** : బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బాచుపల్లి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు బంధువులకు సంక్షిప్త సందేశం (మెసేజ్) పంపిన యువకుడు మరుసటి రోజు ఉదయం చెరువులో శవమై తేలాడు.

**బంధువులకు మెసేజ్ పంపి అదృశ్యం.. చివరకు మృతదేహమై లభ్యం** బాచుపల్లి ఎస్జెబీ కాలనీ నివాసి, దినసరి కూలీగా పనిచేస్తున్న జి. ఆశుతోష్ (22) గురువారం వేకువజామున సుమారు నాలుగు గంటల సమయంలో తాను బాచుపల్లి చెరువులో దూకి చనిపోతున్నట్లు బంధువులకు మెసేజ్ పంపించి అదృశ్యమయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనతో బాచుపల్లి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, మొదట వ్యక్తి అదృశ్యం (మ్యాన్ మిస్సింగ్) కింద కేసు నమోదు చేశారు. శుక్రవారం ఉదయం బాచుపల్లి బైరుని చెరువులో ఆశుతోష్ మృతదేహం నీటిపై తేలియాడుతూ కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. ఆత్మహత్యకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసును బీఎన్ఎస్ఎస్ 194 సెక్షన్ కింద మార్చి బాచుపల్లి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రాఘవపురంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన.

**రూ.83.5 లక్షల వీబీజీ రాంజీ నిధులతో రహదారుల నిర్మాణం.**
**అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.**
**-మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు**



**, రెడ్డిగూడెం, అక్టోబర్ 9(వార్తాప్రభ ప్రతినిధి ):**గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరచి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. రెడ్డిగూడెం పంచాయతీ పరిధిలోని రాఘవపురం గ్రామంలో రూ. 83.5 లక్షల అంచనా వ్యయంతో వీబీజీ రాంజీ నిధుల ద్వారా చేపట్టనున్న 1050 మీటర్ల పొడవునా సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి ప్రజల దైనందిన జీవనానికి ఎంతో అవసరమని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామస్తులకు రాకపోకలు సులభతరమవడమే కాకుండా, రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు.ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ఆశీస్సులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.రాఘవపురంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు రవాణా పరంగా మరింత సౌలభ్యం కలగనుంది. గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ, స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టడం ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తోందని తెలిపారు. అనంతరం టీడీపీ కుటుంబ సభ్యులు నమ్మిక శివనాగులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దసరా శరన్నవరాత్రులు - 2026: "జగన్మాత దివ్య దర్శన్" టికెట్లను విడుదల చేసిన ఈవో వి.కె. శీనా నాయక్

- మన మిత్ర వాట్సాప్ ద్వారా అక్టోబర్ 11, 12, 13 తేదీల టికెట్లు అందుబాటులోకి
- రూ. 1,000 రుసుముతో కుమ్మరిపాలెం నుండి ఉచిత బస్సు రవాణా
- ప్రత్యేక క్యూలైన్ ద్వారా అమ్మవారి ముఖ మండప (బంగారు వాకిలి) దర్శనం

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 9 :(వార్త ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఈనెల 11వ తేదీ నుండి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా సామాన్య భక్తులు ఎలాంటి సిఫార్సులు లేకుండా నేరుగా అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రవేశపెట్టిన "జగన్మాత దివ్య దర్శన్" ప్రత్యేక టికెట్ల కోటాను ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ శుక్రవారం మధ్యాహ్నం 02:00 గంటలకు అధికారికంగా విడుదల చేశారు. ?ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. దసరా ఉత్సవాల తొలి మూడు రోజులైన అక్టోబర్ 11, 12, 13 తేదీలకు సంబంధించిన టికెట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ (9552300009) ద్వారా భక్తులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మూలా నక్షత్రం రోజు మినహాయించి అన్ని రోజులకు విడతల వారీగా దర్శనం టిక్కెట్లు విడుదల చేస్తామని ఈవో తెలిపారు.

**"జగన్మాత దివ్య దర్శన్" విశేషాలు , సౌకర్యాలు:**
టికెట్ రుసుము & ఉచిత రవాణా: ఈ టికెట్ ధర రూ. 1,000/- గా నిర్ణయించారు. 'మన మిత్ర' వాట్సాప్ ద్వారా టికెట్లు బుక్ చేసుకున్న భక్తులను కుమ్మరిపాలెం సెంటర్ వద్ద గల టిటిడి స్థలం నుండి దేవస్థానం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల ద్వారా ఉచితంగా కొండపైకి చేరవేస్తారు.
**ముఖ మండప దర్శనం**కొండపైకి చేరుకున్న భక్తులను ఓం టర్నింగ్ వద్ద గల ప్రత్యేక క్యూలైన్ ద్వారా అనుమతించి, ఆలయ అంతర్భాగంలోని ముఖ మండపం (బంగారు వాకిలి) నుండి శ్రీ జగన్మాత కనకదుర్గ అమ్మవారిని అత్యంత సమీపంగా దర్శించుకునే భాగ్యం కల్పిస్తారు.?సులభతరమైన బుకింగ్: భక్తులు తమ మొబైల్ ఫోన్లలో



9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా కొన్ని నిమిషాల్లోనే సులభంగా తమ టికెట్లను రిజర్వ్ చేసుకోవచ్చు. ఈ సదుపాయాన్ని వినియోగించుకుని సామాన్య భక్తులు ముందస్తుగా టికెట్లు నమోదు చేసుకోవాలని, ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా నిర్దేశిత సమయంలో విచ్చేసి సౌకర్యవంతంగా అమ్మవారి దర్శనం చేసుకోవాలని ఈవో వి.కె. శీనా నాయక్ కోరారు. రూ. 500/-, 300/-, 100/- టిక్కెట్లు రద్దు చేసి ఉదయం 4 నుండి రాత్రి 11 వరకు 4 క్యూ లైన్లు ద్వారా అందరికి ఉచిత దర్శనం ఏర్పాటు చేసినట్లు, స్వయంగా వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులకు ఉదయం 6 నుండి 8 వరకు, మళ్ళీ రాత్రి 7.45 నుండి 9.45 వరకు రూ. 1000/- టికెట్ దర్శనం కేవలం 4 గంటలే ఉంటుండగా,జగన్మాత దివ్య దర్శన్ ద్వారా ఏ సిఫార్సు లేకుండా సామాన్య భక్తులకు 8 గంటలపాటు రూ. 1000/- టికెట్ పై ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసినట్లు ఈవో తెలిపారు.

## మార్కాపురం జిల్లా ఎస్పీ, ఓఎస్డీలను కలిసిన లీగల్ అవేర్నెస్ వాచ్ బృందం

**ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు, ప్రజా రక్షణ అంశాలపై వినతి**
**సానుకూలంగా స్పందించిన ఎస్పీ**



**మార్కాపురం, అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లీగల్ అవేర్నెస్ వాచ్ డైరెక్టర్ నటుకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం శుక్రవారం మార్కాపురం జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనాని, ఓఎస్డీ నవజ్యోత్ మిశ్రాని వారి కార్యాలయలలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ బృందంలో అడ్వకేట్ ఎన్. హర్షిత, అడ్వకేట్ పి. నాగార్జున యాదవ్, అడ్వకేట్ షేక్ జాఫర్, లా స్టూడెంట్ ఎమ్. అంజిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లీగల్ అవేర్నెస్ వాచ్ డైరెక్టర్ నటుకుల శ్రీనివాస్ మాట్లాడుతూజిల్లాలో నెలకొన్న ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు, రోడ్డు భద్రతా లోపాలు, ప్రజల రక్షణకు సంబంధించిన పలు కీలక సమస్యలను ఈ బృందం ఎస్పీ దృష్టికి తీసుకెళ్లింది. ముఖ్యంగా జిల్లా కేంద్రంతో పాటు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల జరుగుతున్న ప్రమాదాలు, హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు నడపడం వంటి అంశాలపై వివరంగా చర్చించారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచడానికి పోలీసు శాఖతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.బృందం వినతిపై జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా చాలా సానుకూలంగా స్పందించారు. ట్రాఫిక్ నిబంధనల అమలులో ఎక్కడా రాజీ పడబోమని, ప్రజల ప్రాణాల రక్షణే తమ తొలి ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై లీగల్ అవేర్నెస్ వాచ్ లాంటి సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని, వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఓఎస్డీ నవజ్యోత్ మిశ్రా కూడా ఈ అంశాలపై తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

## విద్యతో వ్యక్తిత్వ వికాసం-కృష్ణా వీసీ కూన రాంజీ

**అట్టహాసంగా కెబిఎన్ ఫ్రెషర్స్ డే**





**విజయవాడ పశ్చిమ అక్టోబరు 9 :(వార్త ప్రభ ప్రతినిధి)** కేవలం పట్టా పొందటానికి మార్గంగా చదువును ఎంచుకోకూడదని, విద్య మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్ది బాధ్యతాయుతమైన పౌరుడుగా తీర్చిదిద్దే గొప్ప సాధనమని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కూన రాంజీ అన్నారు. 'ఫ్రెష్ వైబ్స్ 26 : జెన్ జీ టు 90' పేరుతో కెబిఎన్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం కళాశాల ప్రాంగణంలో సందడిగా జరిగాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సందడిగా వినోద కార్యక్రమాలు నిర్వహించారు. ఆట పాటలు, కోలాటాలు, సంప్రదాయ నృత్యాలు, జానపద గీతాలు, డప్పు వాద్యాల సందడితో కళాశాల ప్రాంగణం మార్మోగింది. విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంతో కొత్త బ్యాచ్ విద్యార్థులకు స్వాగతించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాంజీ మాట్లాడుతూ చుట్టూ ఉన్న వ్యక్తులు మన ఆలోచనలు, అలవాట్లు, భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని, స్నేహితులతో సహా ప్రతి ఎంపికలోనూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎదుటి వారి నుంచి మంచి లక్షణాల్ని గుర్తించి, నేర్చుకునే అలవాటు చేసుకోవాలన్నారు. ఇతరుల విజయాలు చూసి ప్రేరణ పొందాలని, వారి కన్నా గొప్పగా ఎదిగేందుకు ప్రతి క్షణం కృషి చేయాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ... ఎంచుకునే లక్ష్యం స్పష్టంగా ఉండాలి.. ఆలోచన సానుకూలంగా ఉండాలి.. ప్రయత్నం నిరంతరంగా ఉండాలి.. విజయం సాధించాలనే సంకల్పం అచంచలంగా ఉండాలంటూ.. ప్రేరణాత్మక ప్రసంగం చేసారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ జీవితంలో ప్రతి క్షణం విలువైనదే అనీ, సమయాన్ని సద్వినియోగం చేసుకున్నవారే జీవితంలో విజయాలు అందుకుంటారన్నారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ సాంకేతికయుగంలో కాలంతో పాటు పోటీ పడాలని, ఆత్మవిశ్వాసంతో ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కేబీఎన్ కాలేజీ కోశాధికారి ఎం. వి. కె హరగోపాల్, హిందూ హై స్కూల్స్ కమిటీ కోశాధికారి గోళ్ళ బాబా విజయ్ కుమార్, కేబీఎన్ కాలేజీ కమిటీ సభ్యులు పెరుమాళ్ళ మురళీ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మూలస్థాన ఎల్లమ్మ నవరాత్రులకు ఘన ఏర్పాట్లు

**అధికారులతో ఎమ్మెల్యే పులివర్తి నాని సమీక్ష**



**చంద్రగిరి: అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చంద్రగిరి పురక్షేత్రంలోని ప్రసిద్ధ శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానంలో ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులు, ఉభయదాతలు, ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు : ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, క్రమబద్ధమైన క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర సేవల కోసం 108 అంబులెన్సులు, ప్రత్యేక వైద్య శిబిరాలు, అగ్నిమాపక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాలు, పూల అలంకరణలతో అందంగా తీర్చిదిద్దాలని సూచించారు.బైపాస్ నుంచి ఆలయానికి నూతన రహదారి : వాహన సేవలు, అన్నదాన కార్యక్రమాలకు ముందుకొచ్చిన ఉభయదాతలను ఎమ్మెల్యే అభినందించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా సమష్టిగా కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామని, బైపాస్ రోడ్డు నుంచి నేరుగా ఆలయానికి చేరుకునేందుకు అవసరమైన నూతన రహదారి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు : ఆలయ పరిసరాల్లో మద్యం సేవిస్తూ భక్తులకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పోలీసులను ఆదేశించారు. అనధికార బెల్ట్ షాపులు, మద్యం విక్రయ కేంద్రాలను తొలగించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. దేవస్థాన పవిత్రతను కాపాడుతూ భక్తులకు ప్రశాంతమైన దర్శన వాతావరణం కల్పించాలని ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఈవో మమత, మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్ బాషా,తాసిల్దార్ అమరేశ్వరి, ఎంపీడీవో దేవిక ,పంచాయతీ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు కుమార్ రాజారెడ్డి ,దుబాసి రామ్మూర్తి , పట్టణ అధ్యక్షులు సక్కురి ధనుంజయ రెడ్డి ,కాపు బ్రదర్స్ సునీల్ ,తులసి ,యూనిట్ ఇంచార్జ్ లోకేష్ రాయల్ , రవితేజ యాదవ్ ,లీలా కృష్ణ, టిడిపి నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మానగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు, ఆకట్టుకున్న ఆటపాటలు**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 9, (వార్తాప్రభ) :** పద్మానగర్ ఫేజ్-2 రోడ్ నెంబర్ 20లోని భాగ్యలక్ష్మి నిలయం వద్ద బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో స్థానిక మహిళలు, ఆడపడుచులు సంప్రదాయ వస్త్రధారణతో పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మను కొలిచారు. అనంతరం బతుకమ్మలను మధ్యలో ఉంచి, చుట్టూ చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. కాలనీ ఆడపడుచులంతా ఒకచోట చేరి వేడుకలను ఘనంగా నిర్వహించడంతో ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సంబరాలలో భవాని, సుగుణ, పూజిత, స్వాతి, హేమ, కల్యాణి, శిరీష, అరుణ, వెన్నెల, రమతో పాటు పలువురు మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యాదవులు ఐక్యంగా ఉంటేనే రాజకీయ సాధికారత సాధ్యం

**- యాదవ యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలి**
**- తిరుపతిలో తెలంగాణ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపు**
**- శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఘన స్వాగతం**



**తిరుపతి, అక్టోబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశవ్యాప్తంగా యాదవులు ఐక్యంగా ఉంటూ తమ రాజకీయ, సామాజిక హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడినప్పుడే నిజమైన రాజకీయ సాధికారత సాధ్యమవుతుందని తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. యాదవ యువత పెద్దల అనుభవాలను ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ, అన్ని రంగాల్లో సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్న అనంతరం శుక్రవారం ఆయన తిరుపతిలోని యాదవ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ యాదవ్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, దేశంలో వివిధ రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడంలో యాదవులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ రాజకీయ పదవులు, అధికార వ్యవస్థలో జనాభా ప్రాతిపదికన తగిన ప్రాతినిధ్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులు ఐకమత్యంతో ముందుకు సాగుతూ తమ హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు.విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో యాదవ సమాజం మరింత అభివృద్ధి చెందాలంటే యువత కీలక బాధ్యత తీసుకోవాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి శాసనసభ, పార్లమెంటు వరకు యాదవుల ప్రాతినిధ్యం పెరిగేలా యువత కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, చైతన్యం పెంపొందించడం ద్వారా రాజకీయ సాధికారత సాధించవచ్చని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షుడు అన్నా రామచంద్రయ్య యాదవ్, అశోక్ ఆనంద్, బడి సుధా యాదవ్, చంద్రా యాదవ్, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు కవిత సురేష్, కట్టా జయరాం యాదవ్, చింతా భరణి యాదవ్, నవీన్ యాదవ్, గోపి యాదవ్, ప్రతిభ యాదవ్, గాయత్రి యాదవ్, కుమారి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో యాదవ సంఘం నాయకులు, యువత హాజరయ్యారు.

## ఆగిరిపల్లిలో నేడు విద్యుత్ అంతరాయం

**ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేత**



**ఆగిరిపల్లి, అక్టోబర్ 9 (వార్తా ప్రభ దినపత్రిక):** ఆగిరిపల్లి విద్యుత్ శాఖ పరిధిలోని సబ్‌స్టేషన్లలో అత్యవసర మరమ్మతులు, నెలవారీ నిర్వహణ పనుల నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. అక్టోబర్ 10న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ ఆగిరిపల్లి ఏఈ నాగేశ్వరరావు తెలిపారు. సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల ప్రజలు, రైతులు, వాణిజ్య విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు. మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఏఈ పేర్కొన్నారు.

## మాజీ ఎంపీపీ భాస్కర్ రెడ్డికి చిరు సన్మానం



**చేజర్ల అక్టోబర్ 09 (వార్తాప్రభ)** ఇటీవల మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో చేజర్ల మండల మాజీ ఎంపీపీ తూమాటి విజయ భాస్కర్ రెడ్డికి శుక్రవారం చేజర్ల మండల విద్యాశాఖ అధికారులు చిరు సన్మానం చేశారు.మండల విద్యాధికారులు శ్రీమతి ఇందిరా మరియు మస్తానయ్య సిఆర్ఎంటిలు ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొని సత్కరించడం జరిగినది.

# అంతర్జాతీయ వేదికపై ఆంధ్రప్రదేశ్ కీర్తిని చాటిన సంకు కృపారావు

- యువ క్రీడాకారులకు కృపారావు విజయం స్ఫూర్తిదాయకం.
- కామన్వెల్త్ పవర్లిఫ్టింగ్ స్వర్ణ పతక విజేతకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అభినందనలు.




**జి.కొండూరు,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** కామన్వెల్త్ గేమ్స్ పవర్లిఫ్టింగ్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించి అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ కీర్తిని చాటిచెప్పిన జి.కొండూరు మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన సంకు కృపారావును మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు అభినంది ంచారు.శుక్రవారం జి.కొండూరులో నిర్వహించిన ప్రజాదర్బార్ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేను స్వర్ణ పతక విజేత కృపారావు మర్యాదపూర్వకంగా కలిశా రు.ఈ సందర్భంగా ఆయన సాధించిన విజయాన్ని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ప్రత్యేకంగా ప్రశంసించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కెనడాలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్ పవర్లిఫ్టింగ్ పోటీల్లో కృపారావు స్వర్ణ పతకం సాధించడం రాష్ట్రానికి గర్వకారణ మని కృష్ణప్రసాదు పేర్కొన్నారు. కృపారావు విజయం రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుం దని, సరైన ప్రోత్సాహం, అవకాశాలు లభిస్తే మన క్రీడాకారులు ప్రపంచ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించగలరని అన్నారు.

**క్రీడాకారుడికి ఆర్థికంగా అండగా పి4:** కృపారావులోని క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం ఇప్పటికే పి4 కార్యక్రమం ద్వారా ఆర్థికసాయం అందించింది. ఈ మేరకు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కి లేఖ రాయగా, కృపారావుకు రూ.1 లక్ష ఆర్థికసాయం అందినట్లు తెలిపారు.ప్రతిభ కలిగిన క్రీడాకారుల ను ప్రోత్సహించడం, వారి విజయ ప్రస్థానానికి అవసరమైన సహకారం అందించడం ఎంతో ము ఖ్యమని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పేర్కొన్నారు. కృపారావు సాధించిన విజయాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయనకు భవిష్యత్తులో మరింత ప్రోత్సాహం అందించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# ఘనంగా ప్రపంచ తపాలా దినోత్సవ వేడుకలు



**విజయవాడ(పి.ఐ.బి.),అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** ప్రపంచ తపాలా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు విజయవాడ జనరల్ పోస్ట్ ఆఫీస్ నందు శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయవాడ డివిజన్ సీనియర్ సూపరింట ెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ నరసింహ స్వామి ప్రపంచ తపాలా దినోత్సవ వేడుకల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహ స్వామి తపాలా శాఖ సిబ్బందితో పాటు ప్రజలతో కూడా మాట్లాడి, సమాజంలో తపాలా శాఖ పోషిస్తున్న కీలక పాత్రను వివరించారు. ప్రజలకు నమ్మకమైన సేవలు అందించడంలో, ఉత్తరాలు మరియు పార్సిళ్ల పంపిణీలో, పొదుపు పథకాల ద్వారా ఆర్థిక సేవలను ప్రజలకు చేరువ చేయడంలో తపాలా శాఖ అందిస్తున్న సేవలను ప్రస్తావించారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ, ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి తపాలా శాఖ అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అంకితభా వంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడం ప్రతి తపాలా ఉద్యోగి కర్తవ్యమని ఈ కార్యక్రమం గుర్తు చేసింది. విజయ వాడ జిపిఓ సీనియర్ పోస్ట్‌మాస్టర్ వెంకట స్వామి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఆయన ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు తపాలా సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని, ఐకమత్యాన్ని మరియు సేవాభావాన్ని పెంపొందించాయి. ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా తపాలా సేవల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ, ఉద్యోగులు మరియు ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేసే విధంగా ఈ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసి సిబ్బందికి ప్రోత్సాహాన్ని అందించిన నరసింహ స్వామి కి, అలాగే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సీనియర్ పోస్ట్‌మాస్టర్ వెంకట స్వామి కి పోస్టల్ సిబ్బంది హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఏ ఎస్ డి డి జాబితాలో గుర్తించిన ఓటర్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం

**మైలవరం,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** భారత ఎన్నికల సంఘం మరియు ముఖ్య ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు సర్-2026 ప్రక్రియలో భాగంగా 82-మైలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో ఏ ఎస్ డి డి జాబితాలో గుర్తించబడిన ఓటర్లను మరోసారి క్షేత్రస్థాయి లో రీ వెరిఫికేషన్ చేయడాని కి ప్రత్యేక ప్రక్రియ ప్రారంభమైందని 82-మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ టి.వి.సతీష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు., సర్-2026 ఎన్యూమరేషన్ ప్రక్రియలో భాగంగా గుర్తించబడిన అన్ కనెక్టబుల్ ఫామ్స్ లలో 25 ఆగస్టు 2026 నాటికి మొత్తం 20,709 మంది ఉన్నారనీ,వీరిలో 9,731 మంది మరణించినట్లు తెలియజేశారు.మరో 5,192 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లారని, 5,091 మంది ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో నమోదై ఉన్నారని తెలిపారు.అలాగే 665 మంది గైర్హాజరు మరియు 30 మంది ఇతర కారణాలకు చెందిన వారు ఉన్నారని వెల్లడించా రు.మరోవైపు సర్-2026 ప్రక్రియలో లాజికల్ డిస్క్రిపాన్సీస్ మరియు నో మ్యాపింగ్(మ్యాపింగ్ కాని)కేసులను పరిశీలించగా, నియోజకవర్గం పరిధిలో మొత్తం 1,036 కేసులు ఫైనల్ గా ఇన్ ఎలిజిబుల్ గా గుర్తించబడ్డాయని పేర్కొన్నారు. వీటిలో లాజికల్ డిస్క్రిపాన్సీస్ 857,మ్యాపింగ్ కానివి 179 ఉన్నాయని తెలిపారు.

**మండలాల వారీగా ఫైనల్ ఇన్ఎలిజిబుల్ కేసులు:** రెడ్డిగూడెం మండలంలో ఇన్ఎలిజిబుల్ గా గుర్తించబడిన ఓటర్లు మొత్తం 7 గురు, మైలవరం మండలంలో 24 మంది, జి.కొండూరు మండలంలో 26 మంది,కొండపల్లిలో 797మంది, ఇబ్రహీంపట్నం మండలంలో 5 గురు, విజయవాడ రూరల్ మండలంలో 177 మంది ఇన్ఎలిజిబుల్ గా గుర్తించడం జరిగిందని, వీరంతా ఎక్కడ ఉన్నారో కూడా తెలియదని తెలియజేశారు.ఈ నేపథ్యంలో ఏ ఎస్ డి డి జాబితాలోని ప్రతి ఓటరు వివరాలను బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి మరోసారి పునఃపరిశీలించనున్నారని తెలిపారు.అర్హత కలిగిన ఓటరు పేరు పొరపాటున తొలగించబ డినట్లు గుర్తించినట్లయితే, సంబంధిత ఓటరుకు ఫారం-6 ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించబడుతుందని స్పష్టంచేశారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు తుది ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం మరియు అర్హత లేని పేర్లు కొనసాగకుండా నిర్ధారించడం ఈ ప్రత్యేక పునఃపరిశీలన కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని 82-మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి సతీష్ తెలియజేశారు.

# 'ప్రేరణ స్ఫూర్తి' స్టడీ మెటీరియల్స్ పంపిణీ

- జి.కొండూరు జెడ్పి పాఠశాలలో విద్యార్థులకు
- స్టడీ మెటీరియల్స్ అందజేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు




**జి.కొండూరు,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** జి.కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 'ప్రేరణ స్ఫూర్తి' పేరుతో రూపొందించిన స్టడీ మెటీరియల్స్ ను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు శుక్రవారం అందజేశారు.పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో చదివితే అనుకున్న విజయాలను సాధించవచ్చని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు మంచి సంస్కారం, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు.అందుబాటులో ఉన్న స్టడీ మెటీరియల్ ను వినియోగించుకొని, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ పరీక్షలకు సిద్ధం కావాలని తెలిపారు.ఉపాధ్యాయులు అంకితభావంతో బోధించి విద్యార్థులకు మెరుగైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, అవసరమైన సహకారం అందించడం ద్వారా పాఠశాలలో ఉత్తీర్ణత శతాన్ని పెంచేలా కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ,ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు, తహశీల్దార్ డి.రిబ్కా రాణి,మండల విద్యా శాఖ అధికారి వీరాస్వామి, టీడీపీ మండలపార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు వేములకొండ వెంకటేశ్వరరావు,లంక నాగేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ నేత వీర్ల కృష్ణ యాదవ్ భార్య రోడ్డు ప్రమాదంలో మృతి



**పెడన,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం చిట్టిగూడూరు సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో చిట్టిగూడూరు మాజీ సర్పంచ్, భారతీయ జనతా పార్టీ ఓబీసీ సెల్ కృష్ణా జిల్లా అధ్యక్షులు వీర్ల కృష్ణ సతీమణి వీర్ల మహాలక్ష్మి మృతి చెందారు.మచిలీపట్నం విజయవాడ జాతీయ రహదారిపై డివైడర్ దాటుతున్నారు. అదే సమయంలో వేగంగా వచ్చిన పల్సర్ బైక్ ఆమెను ఢీకొంది. ప్రమాదంలో మహాలక్ష్మి తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం అయింది. హుటాహుటిన బందరు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గుడివాడకు తీసుకువెళ్లగా... చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ప్రమాదంలో ఆమెతోపాటు ఉన్న ఆడపడుచు డొక్కు భారతలక్ష్మి కి సైతం గాయాలయ్యాయి. రోడ్డు ప్రమాదంలో భార్యను కోల్పోయిన వీర్ల కృష్ణ ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి. గూడూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# హంసలదీవి వేణుగోపాలునికి లక్ష విరాళం



**కోడూరు,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** హంసలదీవి గ్రామంలో కొలువుతీరిన శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానానికి కోడూరుకు చెందిన తుమ్మల దేవేంద్ర వరప్రసాద్ - నరసమ్మ దంపతులు రూ.1,00,116 విరాళం అందించారు. దేవేంద్ర నివాసం వద్ద ఆలయ ప్రతినిధి బాలకృష్ణకు ఈ విరాళాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధి నిమిత్తం విరాళం ఇచ్చినట్లు దేవేంద్ర వరప్రసాద్ (కరణం గారు) తెలిపారు. దాతలకు ఆలయ ప్రతినిధి కృతజ్ఞతలు తెలిపారు.

# జనసేన సమన్వయకర్తగా మండలి వెంకట్రామ్



**అవనిగడ్డ,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కో-ఆర్డినేషన్ మచిలీపట్టణం పార్లమెంట్ కమిటీ సమన్వయకర్తగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ నియమితులయ్యారు. తాజాగా జనసేన పార్టీ ప్రకటించిన ఈ కమిటీలో మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి, మండలి వెంకట్రామ్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, డాక్టర్ మాధవి ఉన్నారు. ఈ కమిటీలో నిర్వాహక దళ్ సభ్యులుగా నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి హరి, పంద్రాజు నాగ వెంకట లంకమ్మ ప్రసాద్, సూదాని నందగోపాల్, తోట సోమశేఖర్, లంక సురేష్ ఉన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ పెద్దలు



**విస్సన్నపేట,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మండల యువజన విభాగ ప్రధాన కార్యదర్శి పెండెం విక్రమ్ జన్మదిన ఉత్సవ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి శిరసాని ప్రకాష్, పట్టణ వైసీపీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు, జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎం డి దస్తగిరి, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ మండల అధ్యక్షులు సానం సతీష్, మండల మైనారిటీ జనరల్ సెక్రటరీ ఎస్ కే బాజీ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే ఆలీ,మండల బీసీ సెల్ కార్యదర్శి వెంకట దుర్గాప్రసాద్, మండల మైనారిటీ కార్యదర్శి షేక్ నజీర్ యూత్ నాయకులు షేక్ సిద్ధిక్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో పట్టు శాలువాతో ఘనంగా సన్మానించి కేకు కట్ చేసి జన్మదినోత్సవ కార్యక్రమంలో భాగంగా అందరికీ పంపిణీ చేశారు.

# హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగ విజయదశమి పర్వదినం

-శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మేడ మోహనరావు






**విస్సన్నపేట,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** భారతదేశంలో హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగలో విజయదశమి ఒకటి అని ఆశ్వయు జశుద్ధ దశమినాడు( దసరా) పండుగ జరుపుకోవడం జరుగుతోందని శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మేడా మోహనరావు తెలియజేశారు. దుర్గామాత విజయం, శ్రీరాముడి విజయం, పాండవుల ఆయుధ పూజ తదితరాలు యుగాలు మారిన విజయదశమి పర్వదినాన దుర్గమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించడం వలన విజయం సాధించారని పురాణాల ద్వారా వేద పండితులు మనకు తెలియజేస్తున్నారని ఆయన చెప్పారు. అమ్మవారు 9 అవతారాలతో దర్శనం ఇస్తారని పండుగ పర్వదినాన పదవరోజు దుర్గమ్మ తల్లిగా దర్శనమివ్వటం జరుగుతోందని జమ్మి ఆకుల పూజ విజయదశమి పర్వదినాన సాయంత్రం నక్షత్ర దర్శనం అయిన తర్వాత జమ్మి చెట్టును పూజించి బంధుమిత్రులకు జమ్మి ఆకులను ఇచ్చి బంగారంగా బతకాలి అని శుభాకాంక్షలు తెలియజేయడం ఆనవాయితీగా ప్రతి ఒక్కరి గృహంలో జరుగుతుందని చెప్పారు. వాహనాలకు వృత్తికి సంబంధించిన పనిముట్లు, విద్యార్థుల పుస్తకాలకు, పరిశ్రమ నిర్వహించేవారు యంత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విజయదశమి రోజున పాలపిట్ట పక్షిని దర్శించుకోవటం అత్యంత శుభప్రదంగా భావిస్తారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధార్థ విద్యార్థులలో బతుకమ్మ తల్లిని రంగురంగుల పూలతో ప్రతిష్టించి బతుకమ్మ పాటలు పాడుతూ అంగరంగ వైభవంగా నృత్యాలు జరిపారు.

# గోపువాని చెరువులపై ఆక్రమణలను తొలగించి స్వాధీనానికి తగిన చర్యలు తీసుకోండి

- కృష్ణాజిల్లా కలెక్టర్ ,జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించిన పంచాయతీ రాజ్ శాఖ కమీషనర్.
- ఆక్రమిత చెరువు భూమి అనుభవదారుల్లో సుధీర్ టింబర్ డిపో మేనేజింగ్ పార్టనర్ !



**అవనిగడ్డ,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, గోపువానిపాలెంలోని చెరువుల్లో ఉన్న ఆక్రమణలను తొలగించి, వల్లభుడు చెరువు, పట్టాభిరాముడు చెరువులను స్వాధీనం చేసుకోవలసిందిగా కృష్ణాజిల్లా కలెక్టర్ , జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశిస్తూ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు కమీషనర్ కార్యాలయం ఓ.యస్.డి కామరాజుగడ్డ ఆనంద్ సదరు ఆదేశాలను కలెక్టర్ , డి.పి.వో.కు జారీ చేశారు.య 9.88 సెంట్లు విస్తీర్ణం కలిగి ఆక్రమణలలో ఉన్న వల్లభుడు చెరువు, మరియు య4.44 సెంట్ల విస్తీర్ణం గల పట్టాభిరాముడు చెరువు భూములను జిఓ నెంబర్ 188.ది:21.07.2011 ప్రకారం స్వాధీనం చేసుకునే విషయ-ంమై తగిన చర్యలు తీసుకోవలసినదిగా రాష్ట్ర ఉపలోకాయుక్త జస్టిస్ పి. రజని రాష్ట్ర పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధిశాఖ కమీషనరు ఆదేశించారు. నీటివనరులకు చెందిన చెరువులను ఆక్రమించటం సుప్రీంకోర్టు, మరియు హైకోర్టు తీర్పులకు వ్యతిరేకమని చెరువులోని ఆక్రమణ దారులను తొలగించటానికి తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ కమీషనర్ ను ఉప లోకాయుక్త జస్టిస్ పి.రజని ఆదేశించారు.జి.వో.ఎమ్.ఎస్.నెం.- 188, తేది: 21.07.2011 ప్రకారం చెరువులను స్వాధీనం చేసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ జూన్ 6 న ఉపలోకాయుక్తకు ఫిర్యాదు చేయడంతో సామాజిక నీటి వనరుల ఆక్రమణలు తొలగించి స్వాధీనానికి చర్యలు తీసుకోవాలనే ఉత్తర్వులు వెలువడ్డాయి.

**పరాధీనంలో గోపువానిపాలెం చెరువులు:-** గోపువాని పాలెంలోని య14.32ట్ల విస్తీర్ణం గల వల్లభుడు చెరువు, పట్టాభి రాముడు చెరువు పధీనంలో ఉన్నాయని వల్లభుడి చెరువును ది.17.09.1961 గన్నవరం తహశీల్దారు పట్టాలు ఇచ్చారని, పట్టాభిరాముడు చెరువును ఆ చెరువుకు 1971లో గన్నవరం తహశీల్దారు పట్టాలు ఇచ్చారని , ప్రస్తుతం ఉన్న అనుభవం దారుల్లో యాకమూరుకు చెందిన సుధీర్ టింబర్ డిపో మేనేజింగ్ పార్టనర్ ఉన్నారని , వారి ఆధీనంలోనూ ఆక్రమిత చెరువు భూమి ఉందని పమిడిముక్కల తహశీల్దార్ కె. నవీన్ కుమార్ ది.22.06.2026న కృష్ణాజిల్లా కలెక్టర్ కు అందించిన నివేదికలో పేర్కొన్నారని జంపాన శ్రీనివాస్ గౌడ్ వివరించారు.

# విద్యార్థులకు డ్రాయిశీగ్, వక్రత్వ వ్యాస రచన పోటీలు....



**పెనుగంచిప్రోలు,అక్టోబర్ 9 (వార్తాప్రభ) :** నరేంద్ర మోడీ సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా నరేంద్ర మోడీ గజరాత్ ముఖ్య మంత్రి గా 12 సంవత్సరాలు భారత దేశ ప్రధానిగా 13 సంవత్సరాలు మొత్తం 25 సంవత్సరాలుపూర్తి చేసుకున్న సందర్భంగా సేవాచిత్ర ప్రోగ్రాం రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు అడ్డూర్ శ్రీరామ్ సూచనలతో జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ లో విద్యార్థులకు సేవ చిత్రలో భాగంగా బిజెపి ఎన్ టీ ఆర్ జిల్లా సెక్రెటరీ కల్లూరి శ్రీవాణి నాయకత్వంలో బీజేవైఎం మండల అధ్యక్షులు హేమంత్,గోపి ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్ అండ్ వక్రత్వ వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది, స్కూల్ హెచ్ఎం జలజ మేడం నేతృత్వంలో పోటీలల్లో గెలిసి వచ్చిన పిల్లలకు బహుమతులు ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా సెక్రటరీ మన్నే మాధవి , నరసింహస్వామి, రామారావు చింతా గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు...

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188